తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ సోమవారం, 22 జూలై 2024 పేజీల్-12



# ఎమ్మెల్సీ కవితకు డిఫాల్ట్ బెయిల్‌పై విచారణ

## ఆగస్టు 5కు వాయిదా వేసిన కోర్టు

న్యూఢిల్లీ,జూలై22: ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు డిఫాల్ట్ బెయిల్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది. సోమవారం కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణకు రాగా... ఆగస్టు 5కు కోర్టు వాయిదా వేసింది. నిర్దేశిత 60 రోజుల గడువులో పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయడంలో సీబీఐ విఫలం అయ్యిందని జూలై 8న కవిత తరపు న్యాయవాదులు పిటిషన్ వేసి వాదనలు వినిపించారు. సీబీఐ కవితను 2024 ఏప్రిల్ 11న అక్రమంగా అరెస్టు చేసిందని కోర్టుకు తెలిపారు. జూన్ 7న సీబీఐ అసంపూర్తి ఛార్జ్ షీట్ దాఖలు చేసిందని కవిత తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. సీబీఐ చార్జ్‌షీటులో

మిగతా 2లో..

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## అడవులను పునరిద్ధరించుకోవాలి

## ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు

కరీంనగర్,జూలై22: ప్రకృతిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరదన్నారు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ఇప్పుడు ఉన్నా పరిస్థితుల్లో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగ్యస్వామ్యం కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అటవీ సంపదను కాపాడుకోవడానికి చర్యలు తీసుకుంటుందన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంక్షేమ పథకాల అమలు చేస్తూనే అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. వన మహోత్సవంలో నాటిన మొక్కలను కాపాడే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో అన్ని గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రజలు అనారోగ్యగా బారిన పడకుండా ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు వైద్యారోగ్య శాఖ వారికి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలిపిందని అన్నారు. యంత్రంగం అప్రమత్తంగా ఉంది రాబోవు రోజుల్లో ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దపీటవేస్తుందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణ చేపట్టాలన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో పొంగుతున్న వాగులు

## గోదావరికి ఉధృతంగా వరదనీరు

## పరీవాహకాల్లోని ప్రాజెక్టుల్లో జలకళ

## శ్రీశైలానికి ఉరకలెత్తుతున్న కృష్ణా ప్రవాహం

## గోదావరి వరదపై మంత్రి పొంగులేటి సమీక్ష



విజయవాడ/హైదరాబాద్,జూలై22: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రధాన నదులు కృష్ణా, గోదావరులు పొంగుతున్నాయి. ప్రధానంగా గోదావరికి వరద పోటెత్తుతోంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గత మూడు రోజులుగా ప్రాణహిత, ఇంద్రావతి, తాలిపేరుల నుంచి వరద వచ్చి చేరుతోంది. తెలంగాణలోని గోదావరి పరీవాహకం లోనూ భారీ వర్షాలు పడుతుండటంతో కిన్నెరసాని, ముర్రేడు, కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ-అన్నారం బ్యారేజీల మధ్య వాగుల నుంచి పెద్దఎత్తున వరద వచ్చి గోదావరి నదిలో కలుస్తోంది. దీంతో ప్రవాహం పెరుగుతోంది. మేడిగడ్డ వద్ద 5.52 లక్షల క్యూసెక్కుల వరద ప్రవహిస్తోంది. అన్నారం బ్యారేజీకి 16,850 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడంతో

మిగతా 2లో..

# పొంగులేటికి మంత్రిగా కొనసాగే హక్కులేదు

## రాఘవ కంపెనీ కుంభకోణంపై ఏలేటి ఆరోపణలు

హైదరాబాద్,జూలై2 : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కంపెనీపై భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపణలు చేశారు. యూరో ఎగ్జిన్ బ్యాంక్ కుంభకోణంలో రాఘవ కంపెనీ భాగస్వామి అని అన్నారు. పొంగులేటికి మంత్రిగా కొనసాగే అర్హత లేదని విమర్శించారు. ఆర్బీఐ మార్గదర్శకాలను ఉల్లంఘించి మోసానికి పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలోని బ్యాంకుల జాబితాలో యూరో ఎగ్జిన్ బ్యాంకు లేదని, ఆ బ్యాంకు గ్యారంటీలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కుంభకోణంలోని గుత్తేదారుల పేర్లు త్వరలోనే బయటపెడతానన్నారు. చట్టాలను దుర్వినియోగం చేసి లబ్ది పొందిన గుత్తేదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలోని భారీ గుత్తేదారులు ఈ కుంభకోణంలో భాగస్వాములయ్యారు. బ్యాంక్ గ్యారంటీలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణ కోరాలి. అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను లేవనెత్తుతాం. రూ. 6వేల కోట్లు ఎవరెవరికి ఇచ్చారో ప్రజలముందు పెట్టాలని ఏలేటి డిమాండ్ చేశారు.



# రుణమాఫీపై స్పష్టతలేని సర్కార్

## వివరాలు ఇవ్వలేక పోతున్న అధికారులు

## మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

సూర్యాపేట,జూలై22: రుణమాఫీపై స్పష్టత లేదని వివరాలు అడిగితే అధికారులు గందరగోళానికి గురవుతున్నారని బీఆర్ఎస్ సూర్యాపటే ఎమమెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫీ చేశామని కాంగ్రెస్ నేతలు

మిగతా 2లో..



# ఎమ్మెల్సీ కవితకు డిఫాల్ట్ బెయిల్‌పై విచారణ

మొదటిపేజీ తరువాయి..

తప్పులు ఉన్నాయని కోర్టు కూడా పేర్కొంది. సీఆర్పీసీ167(2) ప్రకారం కవిత డిఫాల్ట్ బెయిల్ పొందే హక్కు ఉందని... ఏడు ఏళ్ళ శిక్ష పడే కేసులో 60 రోజుల వరకు మాత్రమే కస్టడీకి అవకాశం ఉందని... తాము డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన జూలై 6 తేదీ నాటికి కవిత 86 రోజుల కస్టడీ పూర్తి అయ్యిందని ఢిల్లీ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు గతంలో వాదనలు వినిపించారు. ఈరోజు మరోసారి పిటిషన్‌పై విచారణకు రాగా.. కోర్టు ఆగస్టు 5కు వాయిదా వేసింది.
కాగా.. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన కవిత దాదాపు నాలుగు నెలలుగా తీహార్ జైలులోనే ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కేసులు నమోదు చేసిన సీబీఐ, ఈడీ... కవితను అదుపులోకి తీసుకున్నాయి.
అయితే కవిత అరెస్ట్ నాటి నుంచి బెయిల్ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. అనేక మార్లు బెయిల్ మంజూరు చేయాలంటూ ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు పిటిషన్ వేయడం... అందుకు కోర్టు ధిక్కరచడం షరా మామూలుగా మారింది. దీంతో గత కొద్ది నెలలుగా కవిత జైలు జీవితాన్ని గడుపుతూ వస్తున్నారు. తాజాగా కవిత తరపున లాయర్లు కీలకమైన అంశాన్ని బెయిల్ పిటిషన్‌లో పొందుపరుస్తూ డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాలని కోరారు. నిర్దేశిత 60 రోజుల గడువులో పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయడంలో సీబీఐ విఫలం అయ్యిందంటూ కవిత తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ కోర్టు మరోసారి వాయిదా వేసింది. దీంతో మరికొంత కాలం కవిత జైలులోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# తెలుగు రాష్ట్రాల్లో పొంగుతున్న వాగులు

మొదటిపేజీ తరువాయి..

66 గేట్లు ఎత్తి అదేస్థాయిలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇంద్రావతి కలిసిన అనంతరం సమ్మక్క బ్యారేజీ వద్ద 8.23 లక్షల క్యూసెక్కులు, దుమ్ముగూడెం సీతమ్మసాగర్ ఆనకట్ట వద్ద 9.01 లక్షల క్యూసెక్కుల ప్రవాహంతో గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి(43 అడుగులు)ని నది దాటింది. నదీ పరీవాహక ప్రాంతాల్లో వర్షాలు తగ్గక పోవడంతో మరికొంత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో శ్రీరామసాగర్ జలాశయంలోకి ఎగువ నుంచి 18,518 క్యూసెక్కుల వరద చేరుతోంది. నిర్మల్ జిల్లాలోని కడెం నారాయణరెడ్డి జలాశయంలో ఆదివారం ఉదయం నాలుగు వరద గేట్లు ఎత్తారు. మధ్యాహ్నానికి వరద తగ్గడంతో ఒక గేటు మూసేసి మూడు గేట్ల ద్వారా నీటిని దిగువకు వదులుతున్నారు. కృష్ణా నదిలో ఎగువన వరద పెరుగుతోంది. కర్ణాటకలో ఆలమట్టి, నారాయణపూర్ జలాశయాల కింద అప్రమత్తత ప్రకటించారు. ఆదివారం సాయంత్రానికి ఎగువ నుంచి భారీ ప్రవాహాలు వస్తుండటంతో ఆలమట్టి నుంచి దిగువకు 1.50 లక్షల క్యూసెక్కుల నీటి విడుదలను ప్రారంభించారు. ఇది మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు కర్ణాటక జలవనరుల శాఖ అధికారులు అప్రమత్తం చేశారు. నారాయణపూర్ నుంచి 25 గేట్లు తెరిచి 1.45 లక్షల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు. దీంతో జూరాలకు వరద పెరిగింది. ప్రాజెక్టు 22 గేట్లను తెరిచారు. శ్రీశైలం జలాశయం వద్ద 96 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది పరీవాహకంలోని లోతట్టు ప్రాంతాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని పరీవాహక జిల్లాల కలెక్టర్లను రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. వరద పరిస్థితులపై ఆదివారం హైదరాబాద్‌లో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. నదులు, వాగుల ప్రవాహాలతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి.. సమన్వయం చేయాలని కోరారు. రెస్క్యూ బృందాలు, ఎన్డీఆర్ఎఫ్ బృందాల సాయాన్ని తీసుకోవాలని సూచించారు.

# రుణమాఫీపై స్పష్టతలేని సర్కార్

మొదటిపేజీ తరువాయి..

చెప్తున్నారని, కానీ అది ఒక పెద్ద జోక్‌లా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు స్వప్రయోజనాలు చూసుకోవడం తప్ప తెలంగాణ ప్రజల్ని పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వ్యవసాయం, సాగునీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఎవ్వరికీ అవగాహన లేదని జగదీశ్ రెడ్డి అన్నారు. మేడిగడ్డ వద్ద లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలవుతున్నా ఎందుకు ఎత్తి పోయడం లేదో చెప్పాలని మాజీ మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం కాల్వలకు నీరు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరం కొట్టుకు పోతుందని అధికార పార్టీ నేతలు దుష్ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. గత యాసంగిలాగా ఈసారి కూడా రైతులకు నీరివ్వకుండా ఎండబెడితే తీవ్ర పరిణామాలు తప్పవని జగదీశ్ రెడ్డి హెచ్చరించారు. గోదావరి ఆయకట్టుకు నీళ్లందించే అవకాశం ఉన్నా రైతుల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. గోదావరి నీళ్లు వృథాగా పోనీయకుండా తక్షణమే సాగు, తాగు నీరందించాలని డిమాండ్ చేశారు. గోదావరి నీటిని లిఫ్టింగ్ చేయకపోవడంపై ఆయన నిప్పులు చెరిగారు. హామీలు అమలు చేస్తున్నామని డబ్బా కొట్టుకుంటున్న రేవంత్ రెడ్డిని ఉచిత బస్సుల సంఖ్య తగ్గించారని మహిళలు శపిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అప్రకటిత కరెంట్ కోతల నుంచి తప్పించుకునేందుకు విద్యుత్ అధికారులపై నెపం నెట్టే చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేరరహిత సమాజమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది సమిష్టిగా పని చేయాలి: కమీషనర్ సుధీర్ బాబు ఐపిఎస్

## నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా దర్యాప్తు విధానాలు
## సివిల్ వివాదాలకు పోలీసులు దూరంగా ఉండాలి
## రోడ్డు ప్రమాదాల విశ్లేషణ మరియు నివారణ బృందాల ఏర్పాటు

నేరేడ్ మెట్, జూలై 22, (ప్రజాజ్యోతి):
నేరరహిత సమాజమే ధ్యేయంగా అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ అన్నారు. సోమవారం ఆయన నేరేడ్ మెట్ లోని తన కార్యాలయంలో కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, అదనపు డీసీపీలు, ఎసిపిలు, మరియు ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. రాచకొండ పరిధిలో జరిగే నేరాలను అరికట్టాలని, నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని



అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని ఆదేశించారు. రాచకొండ పరిధిలోని పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తమ సమస్యలతో స్టేషన్ కు వచ్చే బాధితులతో స్నేహ పూర్వకంగా నడుచుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరం చేయాలని, సైకిల్ ద్వారా కూడా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు తమ పరిధిలో ఉండే స్టేషన్లను క్రమం తప్పకుండా చెక్ చేయాలని, సమర్థవంతంగా పనిచేసే అధికారులు, సిబ్బందికి ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక నైపుణ్యం, ఆసక్తి, అనుభవం ఉన్న వారికి ఆయా విభాగాల్లో పని చేసేందుకు అవకాశం ఇస్తామని తెలిపారు. ముఖ్యంగా సివిల్ వివాదాలలో పోలీసులు పాల్గొనకూడదన్నారు. తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా, జవాబుదారీతనంతో ఉండాలన్నారు. చట్టపరిధి లోనే పనిచేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షారేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నేరస్థులు తప్పించుకోవడానికి వీలు లేని విధంగా విచారణాధికారులు, కోర్టు మానిటరింగ్
అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. త్వరితగతిన కేసుల దర్యాప్తు పూర్తి చేయాలని, నేరస్తులకు గరిష్ఠశిక్ష పడేలా బలమైన సాక్ష్యాధారాలను సేకరించాలని సూచించారు. మహిళలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాద విశ్లేషణ మరియు నివారణ బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని ఆదేశించారు., కేవలం ఎస్ఓటీ బృందాలు మాత్రమే కాకుండా గతంలో ఎస్ఓటీలో పనిచేసిన అనుభవం ఉన్న అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను అరికట్టడం తమ బాధ్యతగా భావించాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతులు నష్టపోకుండా కల్తీ విత్తనాలలిను అరికట్టాలని, అటువంటి దుకాణాల మీద దాడులు చేయాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల ద్వారా బాధితులు కోల్పోయిన డబ్బు మొత్తం రికవరీ అయ్యేలా పని చేయాలని సూచించారు. ప్రజలను సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ ఎల్ బి నగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డీసీపీ ఎస్బి కరుణాకర్, డీసీపీ క్రైం అరవింద్ బాబు, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి : వినయ్

నేరేడ్ మెట్, జూలై 22, (ప్రజాజ్యోతి):
దివ్యాంగుల పట్ల కనీస సానుభూతి లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఎన్.వినయ్ కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన, పలువురు దివ్యాంగులతో కలిసి నేరేడ్ మెట్ పోలీసు స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ... దివ్యాంగులకు రిజర్వేషన్లు అవసరమా..? అని పై ఆమె చేసిన ట్వీట్ తమను అవమాన పరిచే విధంగా ఉన్నాయని, ఆమె చేసిన వ్యాఖ్యలను ఖండించారు. భారత రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు తీర్పులను ఆమె గౌరవించడం లేదని,తన ట్వీట్ ద్వారా తెలుస్తోందని, దివ్యాంగులపై ఆమె చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. దివ్యాంగుల పై ఆమె చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని, బహిరంగ క్షమాపణ చెప్పాలని వినయ్ డిమాండ్ చేశారు.




# శతవసంతాల దాశరథికి శత సంతకాల నివాళి

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్యుల శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శతవసంతాల దాశరథికి శత సంతకాల నివాళి కార్యక్రమాన్ని చేపట్టరు .కార్యక్రమం లో భాగంగా కళాశాల అధ్యాపక అధ్యాపకేతర విద్యార్థుల చేత దాశరథి పైన వందమంది తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ తమ సంతకాన్ని చేశారు . ఈ కార్యక్రమం లో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాసం శ్రీనివాస్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గోపాల సుదర్శనం పీజీ కోర్సెస్ కోఆర్డినేటర్ డాక్టర్ అయోధ్య రెడ్డి తెలుగు విభాగం అధ్యాపకులు పాల్గొన్నారు



# విద్యుత్తు సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

– ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 22(ప్రజా జ్యోతి):** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని విద్యుత్ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సోమవారం వనపర్తి డిఈ కార్యాలయంలో ఆయన అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వనపర్తి నియోజకవర్గంలో విద్యుత్ పరమైన సమస్యల పరిష్కారానికి కొత్తగా ఏర్పాటు చేయవలసిన విద్యుత్ ఉప కేంద్రాలు, నియంత్రికలు, విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.అధికారులు అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరాను అందించాలని, నియంత్రికల వద్ద వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని ఆయన వారికి సూచించారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, సత్య శీలా రెడ్డి వనపర్తి అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, కొత్తకోట ఏడి.శివశంకర్ రెడ్డి, వనపర్తి ఏడి.వేణు,వనపర్తి ఏఈ రాజయ్య గౌడ్, ఖిల్లా ఘనపురం ఏఈ.కొండయ్య, వనపర్తి మండల ఏఈ.శ్రీనివాసులు, పెద్దమందడి మండల ఏఈ శ్రీకాంత్, గోపాల్పేట ఏఈ.హర్షవర్ధన్ రెడ్డి,పెబ్బేరు ఏఈ అభిలాష్, శ్రీరంగపురం ఏఈ స–ఖేష్, పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల ముప్పేటదాడులు

– రంగాపూర్ గ్రామంలో ఓ ఇంట్లో 15 కింటల్లా బెల్లం స్వాధీనం
– నల్ల బెల్లం విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవు
– ఎక్సైజ్ ఎస్సై సతీష్ కుమార్



**నాగర్ కర్నూల్ జులై 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామంలో సోమవారం ఎక్సైజ్ అధికారులు రూట్ వాష్ లో భాగంగా ముప్పేట దాడులు నిర్వహించగా గ్రామంలోని పడావుపడ్డ పాత ఇంట్లో 15 కింటల్లా నల్ల బెల్లం తో పాటు100 కేజీల హలం స్వాధీనం చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై పూర్తి వివరాల మేరకు ఇలా ఉన్నాయి. సోమవారం ఎక్సైజ్ సిబ్బంది రూట్ వాష్ లో భాగంగా పూర్తి సమాచారం మేరకు దాడులు నిర్వహించగా బెల్లం తో పాటు నాటు సారకు ఉపయోగించే హలం దొరకడం జరిగిందని ఎక్సైజ్ ఎస్సై సతీష్ కుమార్ పేర్కొన్నారు. ఈ బెల్లం పై పూర్తి విచారణ చేపట్టిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడించడంతోపాటు పేర్లు కూడా ప్రకటిస్తామని ఎస్సై వివరించారు. అదేవిధంగా నల్లమల్ల ప్రాంతంలో సారధి సంబంధించిన నల్లబెల్లం హలంతో పాటు నిషేధం లో ఉన్న గుట్కా ప్యాకెట్లు క్రయవిక్రయాలు జరిపిన ఎక్సైజ్ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని అచ్చంపేట ఎక్సైజ్ ఎస్సై సతీష్ కుమార్ హెచ్చరించారు. ఈ ముప్పేట దాడుల్లో ఎక్సైజ్ కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బోధనా సిబ్బందిని నియమించాలి

– వసతుల కొరతతో అడ్మిషన్ పట్ల ఆసక్తి చూపని విద్యార్థులు
– ప్రభుత్వ కాలేజీ ఉన్నప్పటికీ ప్రయివేటు, నారాయణపేట కళాశాలలో అడ్మిషన్లు
– సమస్యలను వెంటనే పరిష్కరించి కళాశాలను విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి
– ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 22 (ప్రజా జ్యోతి):** మఖ్తల్ నియోజకవర్గానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరయినప్పటికీ మఖ్తల్ కేంద్రంగా డిగ్రీ పూర్తి చేయాలన్న విద్యార్థుల ఆశలపై నిర్లక్ష్యం వేళ్లూరుతుందని ఏబీవీపీ నగర కార్యదర్శి వంశీ అన్నారు. డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఫర్నిచర్ బోధించే ఉపాధ్యాయులు లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్న తరుణంలో ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ చేయాలన్న విద్యార్థులు తిరిగి ప్రయివేటు కళశాలలకు నారాయణ పేట కళాశాలలో అడ్మిషన్లు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ కళాశాల ఫర్నిచర్ వసతుల ఏర్పాటు విషయమై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ను ప్రశ్నించగా ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎలాంటి నిధులు రాకపోవడంతో పనులు జరగడం లేదని ఎప్పటికప్పుడు పరిస్థితిని ఉన్నతాధికారులను సంప్రదింపులు జరుపుతున్నామని అన్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర ఉపాధ్యక్షులు నిఖిల్, శరణ్ రాజు నిహాల్ సందీప్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ మఖ్తల్ పాఠశాలలో గురుపూర్ణిమ కార్యక్రమం





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 22 (ప్రజా జ్యోతి):** శ్రీ సరస్వతీ శిశుమందిర్ మఖ్తల్ పాఠశాలలో గురు పూర్ణిమ సందర్భంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా శ్రీ వేదవ్యాస భగవానుడికి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు శ్రీ తొగటి కృష్ణయ్య వ్యాస పూర్ణిమ విశిష్టతను మన సంప్రదాయంలో గురువుకున్న విశిష్టతను గురించి విద్యార్థులకు తెలియచేశారు.రాముడు కృష్ణుడు శివాజీ మహారాజ్ వంటి మహాపురుషులు సైతం ఒక గురువు మార్గదర్శనం ద్వారానే చరిత్రలోనే ప్రముఖ స్థానం సంపాదించుకున్న విషయాలను గుర్తు చేశారు. విద్యార్థుల జీవిత నిర్మాణం కోసం తమ జీవితాన్ని త్యాగం చేసే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఆ భాధ్యతను సక్రమంగా నిర్వర్తించి ఇటీవల పదవీ విరమణ పొందిన శ్రీ తొగటి కృష్ణయ్య ప్రబంధకారిణి సభ్యులచే సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు శ్రీ రఘుప్రసన్న భట్ , సమితి కార్యదర్శి శ్రీ ప్రతాప్ రెడ్డి, పాఠశాల కార్యదర్శి ఆంజనేయులు,ఆచార్య మాతాజీ బృందం, పోషకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల ప్రాథమికోన్నత పాఠశాలలో టీఎల్ఎం మేళ



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 22 (ప్రజా జ్యోతి):** "శిక్ష సప్తాహ" కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం రుద్రసముద్రం గ్రామంలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు టిఎల్ఎం మేళ ఏర్పాటు చేయడం జరిగింది. టిఎల్ఎం ద్వారా విద్యార్థులకు విషయాలను అర్థం అయ్యేటట్లు బోధించడానికి ఉపయోగించడం జరుగుతుంది అని కార్యక్రమం సందర్భంగా పాఠశాల హెచ్ఎం హేమలత వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్ ప్రహల్లాధ్, ప్రమీల విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

– ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్నూరు రవీందర్





**వనపర్తి టౌన్, జులై 22 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ కమిటీలు పనిచేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్నూరు రవీందర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో సోమవారం బిజెపి వనపర్తి మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్నూరు రవీందర్ ముఖ్యఅతిథిగా మండల అధ్యక్షులు సంద వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు రవీందర్ మాట్లాడుతూ.. రెండు మాసాల క్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి పోలింగ్ బూత్ లో ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ పథకాలను గడపకు గడపకు చేరవేసి క్రియాశీలకంగా పనిచేయడం కారణంగానే ప్రతి పోలింగ్ బూత్ లో మన అభ్యర్థి భరత్ ప్రసాద్ కు పెద్ద ఎత్తున ఓటు వేశారని ఓటమికి కృంగిపోకుండా పార్లమెంటు ఎన్నికల్లో వచ్చిన ఓట్లను సంకల్పంగా తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బూత్ కమిటీలు పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా ఉచిత బస్సు ప్రయాణం మినహా ఏది అమలుకు నోచుకోలేదని ప్రతి మహిళకు నెలకు 2500/- ప్రతి ఎకరానికి రైతు భరోసా 15000/- కౌలు రైతులకు రైతు భరోసా వర్తింపు రైతు కూలీలకు ఏటా 12,500/-, 4000/- నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్లు 4000/- ప్రతి విద్యార్థినికి ఉచిత స్కూటీ, 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ హామీలు అమలు చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. జూన్ నెలలో రైతులకు ఇయాల్సిన పెట్టుబడి సాయం 12,500/- రైతు భరోసా డబ్బులు రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటుందని వారం రోజుల్లో రైతు భరోసాను విడుదల చేసి కాంగ్రెస్ నిజాయితీని నిరూపించుకోవాలని, పార్టీ పై ప్రభుత్వం పై పట్టు లేని రేవంత్ రెడ్డి కాంట్రాక్టర్లు, పారిశ్రామికవర్గాల నుండి 10% కమిషన్లు వసూలు చేస్తూ ఢిల్లీకి కప్పం కడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికల్లో పనిచేసిన బూత్ కమిటీ అధ్యక్షులను శక్తి కేంద్ర ఇన్చార్జులు మండల నాయకులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పి బాలరాజు మండల ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్ ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ గౌడ్ పి రాజేందర్ యువ మోర్చా అధ్యక్షులు వెంకటేష్ నాయక్ నాయకులు అంజి చిన్నయ్య యాదవ్ మంద సోమన్న బూత్ కమిటీ అధ్యక్షులు రంజిత్ కరుణాకర్ రాము అంజి శివ వెంకటేష్ విష్ణు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్

– బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



**వనపర్తి, జులై 22 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఆదేశానుసారం ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ని మొత్తం 06 ఫిర్యాదులు రావడం జరిగినదని అందులో భూ ఫిర్యాదులు 02, పరస్పర గొడవలు 03, భార్యాభర్తల గొడవలు 01 పిర్యాదులు వచ్చాయని తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోభివృద్ధిపై ఒక్కొక్కటిగా సమీక్ష

– పనులు పూర్తయిన పాఠశాలల మెజర్మెంట్ బుక్ సమర్పించాలి

– సజావుగా నాణ్యతతో పూర్తయితే అధికారులు, కమిటీ ధ్రువీకరణ తప్పనిసరి

– అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్షలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి, జులై 22 (ప్రజా జ్యోతి):** అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సజావుగా పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యా శాఖ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు 219 పాఠశాల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతులు పూర్తి అయ్యాయని మిగిలిన 39 పాఠశాలలను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి అయిన పాఠశాలలకు మెజర్మెంట్ బుక్ (యం.బి) సమర్పించాలని యం.బి తో పాటు పనులు సజావుగా నాణ్యతతో పూర్తి అయినట్లు ధ్రువీకరణ పత్రం జత చేయాలన్నారు. మండల విద్యా అధికారి, పాటశాల ప్రధానోపాధ్యాయుడు, పాటశాల కమిటీ ఛైర్మన్ ధ్రువీకరణ పత్రంపై సంతకం చేయాల్సి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పని ప్రారంభం కాక ముందు ఫోటో, పని జరుగుతున్నప్పుడు ఫోటో, పూర్తి అయిన తర్వాత ఫోటో ఖచ్చితంగా జత చేయాలని అప్పుడే బిల్లులు పాస్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. మిగిలిపోయిన 39 పాఠశాలల పనుల పురోభివృద్ధి పై ఒక్కొక్కటిగా సమీక్ష నిర్వహించారు. వారం రోజుల్లో అన్ని పాఠశాలల పనులు పూర్తి చేసి యం.బి లు పంపించాలని ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యా శాఖ అధికారులు తదితరులు వెబ్ ఎక్స్ ద్వారా పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ





**అచ్చంపేట జులై 22 (ప్రజాజ్యోతి ):** అచ్చంపేట నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 113 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు సోమవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ స్థానిక ప్రజాభవన్ లో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ పేద ఆడబిడ్డల పెళ్లి కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ ఛైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, ఆర్టీవో, ఆయా మండలాల తహసిల్దార్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై22:** నారాయణపేట జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్లోని ప్రజావాణి సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 49 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట, వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ మధ-ుమోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెంచు బాలబాలికలను పనుల నుండి విముక్తి కల్పించాలి

– చెంచు బాలబాలికలను పనుల్లో పెట్టే వారిపై కఠిన చర్యలు చేపట్టాలి

– జిల్లాలో, చెంచు పెంటల్లో సాంస్కృతిక కళాకారులతో అవగాహన కల్పించాలి

– బాల్య వివాహాలు జరగకుండా చూడాలి

– నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ జులై 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలోని 88 చెంచు పెంటల్లోని బడి ఈడు చెంచు బాల బాలికలు వివిధ రకాల పనుల్లో పనిచేస్తున్న చెంచు బాల బాలికలను గుర్తించి, వారిని బడుల్లో చేర్పించి, వారికి మెరుగైన విద్యను అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడి తో కలిసి బడి ఈడు కలిగిన చెంచు పిల్లలను బాల కార్మిక పనుల నుండి విముక్తి కల్పించి, మెరుగైన విద్యను అందించేందుకు స్త్రీ శిశు సంక్షేమ, లేబర్, ఐటిడిఏ అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని 88 చెంచుపెంటల్లో నివసిస్తున్న చెంచు పిల్లలను వివిధ రకాల పనుల్లో పనిచేయిస్తున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులనుఆదేశించారు. ముఖ్యంగా చెంచు పిల్లలతో పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ, సాంస్కృతిక సారథి కళాకారులతో అన్ని చెంచుపెంటల్లో నివసిస్తున్న చెంచు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, వారికి చైతన్యపరచి, అనువైన పాఠశాలల్లో నమోదు చేయించేలా కృషి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనేక మంది చెంచు బాలలు పాఠశాలలకు దూరమై బాలకార్మికులుగా దుర్భర జీవితాలను గడుపుతున్న రానే సమాచారం తన దృష్టికి వచ్చిందని కలెక్టర్ తెలిపారు. తక్కువ మొత్తంతో డబ్బుతో చెంచు బాలల తల్లిదండ్రులను లోపర్చుకొని వివిధ రకాల పనుల నిమిత్తం పిల్లలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, అట్టి వాటిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని, పిల్లల చదువుకు కావలసిన వసతుల సమకూర్చడంతో పాటు వారికి కావలసిన దుస్తులు ఇతర అవసరాలను జిల్లా యంత్రాంగం తరపున ఏర్పాట్లు చేయనున్నట్లు కలెక్టర్ సూచించారు. లేబర్ చట్టాలతోపాటు ముస్కాన్ చట్టాలను అవలంబించి చెంచు బాల బాలికలను పనుల నుండి విముక్తి కల్పించి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసేలా అధికారులు కృత నిశ్చయంతో కృషిచేయాలన్నారు. పిల్లలను పనుల నుంచి విముక్తి కల్పించి బడుల్లో చేర్పించిన తర్వాత వారిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. చెంచు బాలికలకు బాల్య వివాహాలు జరగకుండా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు పిల్లల విద్యా అవసరాలను గుర్తించేలా అవగాహన కల్పించడమే శాఖల అధికారుల ప్రథమ కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు. ముస్కాన్ ద్వారా నిర్వహించిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముస్కాన్ తరహాలోనే చెంచు బాల బాలికలను పనుల నుంచి విముక్తి కల్పించి వారికి మెరుగైన విద్యను అందించేలా కృషి చేయాలని కోరారు. ఎలాంటి ఆశ్రమం, నిరాధారణకు లోనైనా పిల్లలను, గుర్తించి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని శాఖలు సమిష్టితో పని చేయాలని అన్నారు. రెస్క్యూ సిబ్బంది వృత్తిపరమైన, వ్యక్తిగతమైన బాధ్యతగా శ్రద్ధతో పనిచేసి పిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలని అన్నారు. జిల్లాలో వీధి బాలలు, వీక్షణను చేస్తున్న వారు లేకుండా కృషిచేసి మంచి సమాజాన్ని నిర్మించేందుకు కంకణ బద్ధులం కావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణ్ రావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలం గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయవాది రాపోల్ భాస్కర్ చే
## కొత్త చట్టాల సవరణ క్రిమినల్ మేజర్ యాక్ట్ బుక్స్ అందజేత



**పరిగి, జూలై 22 (ప్రజాజ్యోతి):** పరిగి అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్ యాదవ్, జనరల్ సెక్రెటరీ ఎం. భక్త కుమార్, ట్రెజరర్ అలీమోదీన్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ రాజేందర్ గౌడ్, ఆధ్వర్యంలో కొత్త చట్టాల సవరణకు సంబంధించిన క్రిమినల్ మేజర్ యాక్ట్ బుక్స్ ను రాపోల్ భాస్కర్ హైకోర్టు న్యాయవాదిచే వారి మాతృమూర్తి రాపోల్ రాములమ్మ జ్ఞాపకార్థం జూనియర్ న్యాయవాదులకు, సీనియర్ న్యాయవాదుల చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా రాపోల్ భాస్కర్ న్యాయవాదికి, పరిగి న్యాయవాదులు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా నూతనంగా నియమితులైన ఏపిపి గోపాల్ కు అలాగే నూతనంగా నియమితులైన ఏజిపి బాలముకుందం కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు లింగం, దామదర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వెంకట్రాములు, ఇబ్రహీం ఖాన్, ఆనంద్ గౌడ్, వెంకట్ రెడ్డి, నరేందర్ యాదవ్, రామచంద్రయ్య, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## జాంగారి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన
## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



**నందిగామ, జూలై 22(ప్రజాజ్యోతి)బీ** తెలంగాణ విద్యార్థి ఉద్యమ నేత, కాంగ్రెస్ యువ నాయకులు జాంగారి రవి జన్మదినం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో జంగారి రవి ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి తదితరులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీశ్వ కిష్టయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వై యాదయ్య యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, సీనియర్ నాయకులు బాబర్ ఖాన్, బాలరాజ్ గౌడ్, తిరుపతి రెడ్డి, అగనూరు బస్వం, సుదర్శన్ గౌడ్, ఖాదర్ గోరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్ సమీక్ష





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 22(ప్రజా జ్యోతి):** జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక రాజ్ సోమవారం కడ కార్యాలయంలో వికారాబాద్, నారాయణపేట జిల్లా కలెక్టర్లు ప్రతీక్ జైన్, సిక్తా పట్నాయక్ లతో సమీక్షించారు. నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, వికారాబాద్, నారాయణపేట్ అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ నరుల, కడ ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి లు సమీక్షలో ఉన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య మంత్రి కార్యదర్శికి పూల బొకే తో స్వాగతించారు.

## టీసీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా గద్దగూటి ఎట్టయ్య



**హైదరాబాద్, జూలై 22 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సిటిజన్ కౌన్సిల్(టీసీసీ) ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఎన్జీవో రంగారెడ్డి జిల్లా నూతన అధ్యక్షునిగా మహేశ్వర మండలంలోని గ్రామనివాసి తెలంగాణ హైకోర్టు ప్రముఖ న్యాయవాది గద్దగూటి ఎట్టయ్య ముదిరాజ్ కు ఎన్నిక చేసినట్టు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ టిసిసి కార్యాలయంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. గత పది సం.లుగా తెలంగాణ సిటిజన్ కౌన్సిల్లో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, జాతీయ సమైక్యత, న్యాయపరమైన శిబిరాలలో పాల్గొన్నారు. న్యాయ శాస్త్రంలో ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్ఎం పీజీ పట్టా పొందారు. గతంలో రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ 104లో న్యాయ సేవలు అందించారు. సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ కంపెనీ వినియోగదారుల ఫోరం లేబర్ కోర్టు బ్యాంకింగ్, ట్రిబ్యునల్, తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో ఎంతో ప్రఖ్యాతి పొందారు. గ్రామీణ ప్రాంత యువకులకు, విద్యార్థులకు విద్యా వ్యాప్తికై ఉచిత విద్యాబోధన, న్యాయ సలహాలు అందిస్తూ వారిని చైతన్యవంతం చేస్తున్నారు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడిగా విద్యార్థి విభాగంలో చురుకుగా తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్నారు. ప్రముఖ ప్రభుత్వ బ్యాంకింగ్ సంస్థలకు, ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థలకు ప్యానల్ అడ్వైజర్ గా, న్యాయ సలహాదారులుగా ఉన్నారు. ప్రస్తుతం హిందూ ఆచార్య సభ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా, మహేశ్వరం మండల్ ముదిరాజ్ సంఘం ప్రచార కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో
## ప్రజావాణి నిర్వహించిన ఆర్డిఓ అశోక్ చక్రవర్తి



**కల్హేర్ ./ నారాయణఖేడ్ జులై 22 ప్రజా జ్యోతి** నారాయణఖేడ్ నియోజకవర్గ లోని పలుకు మండలాలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఆర్డీవో %ూ%. అశోక్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహణ జరిగింది పలు మండల ప్రజలు ఫిర్యాదులను సమర్పించడం జరిగింది సమస్యల వినతులను ఆయన స్వీకరించారు మొత్తం నిర్వహించిన ప్రజావాణిలో కేవలం 5 ఐదు దరఖాస్తులు వచ్చాయని ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ కమిషనర్, జగన్ ఏ డి ఏ పి ఆర్ డి ఎంపీడీవో తాసిల్దార్ తదితర ఉన్నపాధికారులు ప్రజావాణిలో పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు నిర్మించి జలనిధిని పెంచుదాం

– సమన్వయ కర్త వై చైతన్య రెడ్డి

**హైదరాబాద్, జూలై 23 (ప్రజా జ్యోతి) :** జలమండలి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలి సంయుక్త ఆధ్వర్యంలో ఎస్ఆర్ నగర్ డివిజన్ లోని మ్మెల్యే కాలనీలో సమన్వయ కర్త చైతన్య రెడ్డి సారథ్యంలో ఇంటింటి సర్వే లో భాగంగా ఎమ్మెల్యే కాలనీలో ప్రతి ఇంటికి వెళ్ళి ఇంకుడు గుంతలను పరిశీలించి వున్న వాటిని శుభ్రము చేసుకునే విధానము మరియు పునరుద్ధరణ పద్ధతులు ఇంటి యాజమానులతో మాట్లాడుతూ



ఇంకుడు గుంతల ప్రాముఖ్యత. నిర్మాణము, విలువలపై అవగాహన కల్పిస్తూ జలమండలి చేస్తున్నా ఈ జలయజ్ఞంలో ప్రతి వ్యక్తి బాగస్వాములై నీటి నిల్వల పెంపునకు కావలసిన మార్గదర్శకలు ఇస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలి సమన్వయకర్త .వై చైతన్య రెడ్డి, కోఆర్డినేటర్లు ఎం.నవీన్, బి.హిందూస్తాన్,గణేష్ పవన్ పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ప్రజావాణిలో ఫిర్యాదు



**మౌలాలి, జూలై 22, (ప్రజాజ్యోతి):** మౌలాలి డివిజన్ పరిధిలోని పలు ప్రధాన రహదారులపై స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని హనుమాన్ నగర్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం న 'ప్రజావాణి' కార్యక్రమంలో వారు సర్కిల్ ఉపకమిషనర్ జీ.రాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆ కాలనీ చీఫ్ అడ్వయిజర్ మేకల మోహన్ యాదవ్ , అధ్యక్షుడు మహేష్ యాదవ్ లు మాట్లాడుతూ... మౌలాలి మెయిన్ రోడ్ లో ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయన్నారు. వాహనాలు స్పీడ్ గా వెళ్లడం వల్ల పాదచారులకు రోడ్ క్రాసింగ్ చేయడానికి చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. గతంలో చాలాసార్లు రోడ్ క్రాసింగ్ సమయంలో యాక్సిడెంట్స్ జరిగాయని, ఇది గుర్తించి హనుమాన్ నగర్ జవహర్ నగర్ టర్నింగ్ ప్లేస్ లో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా క్లాసిక్ ఫంక్షన్ హాల్ ఎదురుగా, గాంధీనగర్ వెళ్లే దారిలో చాలా గుంతలు ఉన్నాయని వాటిని వెంటనే మరమ్మత్తు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఉపాధ్యక్షులు భిక్షపతి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శేఖర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు నిర్మించు కోవాలి

– వినోబా నగర్ డెవలప్మెంట్ సొసైటీ సమన్వయకర్త అనిల్ కుమార్



**హైదరాబాద్, జూలై 22 (ప్రజా జ్యోతి) :** వినోబా నగర్ దేవలప్ మెంట్ సొసైటీ సమన్వయ కర్త అనిల్ కుమార్ అధ్వర్యంలో ఇంటింట సర్వేలో భాగంగా సోమవారం ఎస్ఆర్ నగర్ డివిజన్ మాదాపూర్ లోని విఠల్ రావు నగర్ లో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఇంకుడు గుంతలు లేని ఇంటి యాజమానులకు క్రొత్తగా ఇంకుడు గుంతలు నిర్మించు కోవాలని, వర్షపు నీరు వృథగా రోడ్డుపై వెళ్ళకుండా ప్రతి నీటి బొట్టును బిగిసి పట్టి, నీటి నిల్వలు పెంచి పర్యావరణాన్ని, కాపాడాలని, నీటి సంరక్షణ, నీటి పొదుపు మానవ అభివృద్ధికి ఎంతో అవసరమని సత్యాన్ని, విలువను అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కే.అనిల్ కుమార్, బి.వంశీ, కే.మనోజ్, రిత్విక్, అరుణ్ డి.రాజా పాల్గొన్నారు.

# సంప్రదింపుల ద్వారానే అభివృద్ధికి పరిష్కారం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- షాద్‌నగర్ చౌరస్తాలో 100 ఫీట్లతో సర్కిల్ నిర్మాణానికి ప్రణాళిక - సర్కిల్ విస్తరణపై చర్చ కోసం అఖిలపక్షం సమావేశం
- హాజరైన మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, భీష్వ కిష్టయ్య, చైర్మన్ నరేందర్, కౌన్సిలర్లు
- అఖిలపక్షంలో తమ వాదన వినిపించిన కాంగ్రెస్, బిజెపి, టిడిపి, బీఆర్ఎస్, సిపిఎం, బిఎస్పీ, జె.ఎస్.పి, పార్టీలు, జర్నలిస్టులు, పోలీసులు, అధికారులు





**నందిగామ, జూలై 22(ప్రజాజ్యోతి):** భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని షాద్ నగర్ పట్టణ అభివృద్ధి కోసం అందరి సూచన సలహాలను తీసుకుని అందమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని ఇందులో ఎలాంటి సందేహం లేదని, రాజకీయాలకు అసలు తావు లేదని షాద్ నగర్ ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్” అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో పెరుగుతున్న పట్టణ జనాభాను దృష్టిలో పెట్టుకొని చౌరస్తా విస్తరణ చేపట్టడానికి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమానికి షాద్ నగర్ నియోజకవర్గం అఖిలపక్ష పార్టీలకు ప్రభుత్వం తరఫున ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు స్థానిక మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్య, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్థానిక నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, పట్టణ సీఐ విజయ్ కుమార్, ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ అండ్ బి డిఈ రవీందర్, సిపిఎం సీనియర్ నాయకులు ఎన్ రాజు, బిఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, సర్వర్ పాషా, నందీశ్వర్, రాయికల్ శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘు, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, తోకల దామోదర్ రెడ్డి, బిజెపి నేతలు మల్చాల మురళి, వంశీ, టిఆర్ఎస్ నాయకులు యుగంధర్, మీడియా ప్రతినిధులు శరత్, మిద్దెల సత్యనారాయణ, రాజేష్, సరపు రమేష్, భాస్కర్, ధన్నారం రమేష్, శివ, రాజశేఖర్ గౌడ్, ఉర్దూ పాత్రికేయులు అర్షద్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా అఖిలపక్ష సమావేశంలో ఆయా నాయకుల పార్టీల అభిప్రాయాలను చర్చించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఎంతోమంది నాయకులకు ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులుగా అవకాశం లభిస్తుందని, అయితే ఈ సమయంలో భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని పట్టణ అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. తనకు వచ్చిన అవకాశంతో రోడ్డు విస్తరణ పనులు పట్టణంలో చేపడుతున్నట్టు పేర్కొన్నారు. పట్టణ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య విపరీతంగా ఉందని పెరిగిన జనాభాకు అనుగుణంగా సరైన సదుపాయాలు లేవని పేర్కొన్నారు. అందుకే అధికారుల నిబంధనల ప్రకారం మాస్టర్ ప్లాన్ లో భాగంగా 100 ఫీట్ల సర్కిల్ ఇక్కడ ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. నష్టపరిహారం సాధ్యసాధ్యులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించడం జరుగుతుందని తెలిపారు. అఖిలపక్షం కోరిన విధంగా వీలైతే ముఖ్యమంత్రిని కల్పించే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. మొదట ప్రభుత్వ నిబంధనలు వాటి అంశాలను పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. అభివృద్ధి జరుగుతుందంటే కొంత నష్టం మరికొంత లాభం జరగవచ్చు అని దానికి ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే అన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కొన్ని సందర్భాల్లో అభివృద్ధి కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని వాటిని ఎవరు తప్పు పట్టని అన్నారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రజలు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినప్పుడే అనుకున్న అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అఖిలపక్షాలకు ప్రభుత్వం తరఫున ఆహ్వానం పలికామని తన అవమానాన్ని మన్నించి మాజీ ఎమ్మెల్యేలు ఇతర పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు రావడం సంతోషకరమని జర్నలిస్టులు కూడా తమ అభిప్రాయాలను చెప్పారని పేర్కొన్నారు. తమ మనసులోని అభిప్రాయాలను అందరూ చెప్పారని వాటిని పరిగణలోకి తీసుకొని ముందుకు వెళ్తామని తెలిపారు. ఇంకా అవసరమైతే మరిన్ని సమావేశాలు ఏర్పాటు చేస్తామని పెద్ద ఎత్తున దీనిపై అవగాహన కల్పిస్తామని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి జరగకపోతే భవిష్యత్తు తరాలు క్షమించవని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వ ప్రయత్నానికి రాజకీయాలకు పార్టీలకు అతీతంగా అందరూ సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

**అభివృద్ధి విషయంలో కఠినంగా ఉండాలి - మాజీ ఎమ్మెల్యే బక్కని**

అభివృద్ధి వ్యవహారాల్లో పాలకులు అధికారులు నిక్కచ్చిగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి నష్టం జరగకుండా అభివృద్ధి సాధ్యపడదని మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు చెప్పారు. అభివృద్ధి వ్యవహారాల్లో కొంత నష్టం కూడా ఉంటుందని వాటిని భరించి ముందుకు సాగినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. అయితే ఇలాంటి ప్రణాళికలు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం అధికారులపై ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం వాటి నిబంధనలు చట్టాలు ఎవరు ఉల్లంఘించలేరని దీనిని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. విస్తరణ పనులు చేపడితే భావన యజమానులకు నష్టం జరిగితే వాటికి సంబంధించిన నష్టపరిహారం పై సాధ్యసాధ్యాలపై ఎమ్మెల్యే అందరికీ అర్థమయ్యే విధంగా చెప్పాలని అప్పుడు ఎలాంటి ఒడిదుడుకులు ఎదురుకావని అన్నారు. వాస్తవానికి ఈ సమాజంలో ఈ భూములు ఆస్తులు ఎవరి సొత్తు కాదని ఈ భూమిపై అందరం జీవించే సమాన హక్కు ఉందని పదిమంది ప్రయోజనం కోసం కొందరికి నష్టం జరిగిన వాటిని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బక్కని నరసింహులు అన్నారు.

**పదిమందికి నష్టం జరిగినా వేల మందికి లాభం - మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి**

పదిమందికి నష్టం జరుగుతుందని వేలాది మందికి లాభం జరిగే పనులను ఎప్పుడు ఆపకూడదని అవి నిర్విఘ్నంగా కొనసాగాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అన్నారు. అభివృద్ధి పేరిట ప్రణాళిక చర్యలు చేపడితే అన్ని వర్గాలు దానిని సమర్థించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. అభివృద్ధి నిర్మాణ పనుల విషయంలో సాధ్య సుసాధ్యాలపై అధికారులు నిబంధన ప్రకారం వ్యవహరించాలని, స్థానిక ఎమ్మెల్యే ఈ వ్యవహారాన్ని స్వయంగా సమీక్షించి అభివృద్ధికి కంకణ బదులు ఉండాలని దిశా నిర్దేశం చేశారు.

**అందరికీ అనువుగా ఉండేట్టు విగ్రహాలు పెట్టండి - మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్య**

రోడ్డు విస్తరణ పనులు లక్షలాదిమంది ప్రజలకు ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా దేశ నాయకుల విగ్రహాలు అందరికీ అనువుగా పెడితే బాగుంటుందని తన అభిప్రాయాన్ని చెప్పారు.

**అఖిలపక్షాన్ని ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లాలి - బిజెపి నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వీలైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు అఖిలపక్ష నాయకులను తీసుకువెళ్లి అభిప్రాయాలను చెప్పే విధంగా చూడాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి సూచించారు. అభివృద్ధి పనులు ఎవరికైనా నష్టం జరిగితే వారికి నష్టపరిహారం ఇచ్చే విషయమై ప్రజలకు అవగాహన చేయాలని చెప్పారు. 100% అభివృద్ధి పనులు చేపట్టడం మంచిదేనని దానికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. అభివృద్ధి విషయంలో బిజెపి పూర్తిగా సహకరిస్తుందని అన్నారు.

**చౌరస్తా నలు దిశలా అభివృద్ధి జరగాలి - మున్సిపల్ చైర్మన్ నరేందర్**

పట్టణ చౌరస్తాలో నలుదిక్కలకు వెళ్లే రహదారులు చట్టనిబంధనల ప్రకారం అభివృద్ధి జరగాలని దానికోసం మున్సిపాలిటీ తన పూర్తి సహకారం అందజేస్తుందని చైర్మన్ కే. నరేందర్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పట్టణ అభివృద్ధి కోసం టిఆర్ఎస్ పార్టీ కూడా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా అభివృద్ధి విస్తరణ పనులు చేపట్టే క్రమంలో పేద ప్రజలు ఎంతోమంది ఫుట్ పాతులపై జీవనం సాగిస్తుంటారని వారికి కూడా ప్రత్యామ్నాయంగా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.

**స్వరూపం మారుతుంది - సిపిఎం నేత ఎన్ రాజు**

పట్టణ అభివృద్ధి సాధ్యమైనప్పుడు వాటి స్వరూపం కూడా మారుతూ ఉంటుందని దానికి తగినట్టుగా ప్రణాళికలు చేసుకొని అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఎం నేత రాజు ఎమ్మెల్యేను కోరారు. అభివృద్ధి విషయంలో సిపిఎం పార్టీ ఎల్లవేళలా సహకరిస్తుందని తెలిపారు. పేద వర్గాలకు సామాన్యులకు నష్టం కల్పించకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి పనులు జరిగే సమయంలో కొంత ఉత్కంఠ ఉంటుందని అయితే దానికి ప్రత్యామ్నాయ చర్యలు ముందుగా చెప్పి అందరి ఆమోదం పొందాలని చెప్పారు. సర్కిల్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**అంబేద్కర్ విగ్రహం ఉండాలి - బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్**

పట్టణ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేయబోయే సర్కిల్ మధ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని అంబేద్కర్ చౌరస్తాగా ఇప్పటికే చలామణిలో ఉందని అందుకు తగ్గట్టు ఉండాలని చెప్పారు. మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ.. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టులు లట్టుపల్లి మోహన్ రెడ్డి, ఎండి ఖాజాపాషా (కెపి) మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధిలో మీడియా పాత్రను కూడా గౌరవించి అఖిలపక్ష సమావేశంలో అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధి పథంలో ఒక ప్రాంతం దూసుకుపోవాలంటే రోడ్లు మంచిగా విస్తరించి అందరికి సౌలభ్యంగా ఉండాలని అప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అభివృద్ధి పనులు కఠినతనమైనప్పటికీ వాటిని సాధించే దిశగా అధికారులు రాజకీయ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రజా సంఘాల నాయకులు ఏకాభిప్రాయానికి వస్తే ఎలాంటి అడ్డంకులు ఉండవని పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నప్పటికీ పట్టణ అభివృద్ధి విషయంలో మీడియాను వారి అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవడం అభినందనీయమని అన్నారు. నిబంధనల ప్రకారం చట్టబద్ధంగా అధికారులు ముందుకు సాగాల్సిన అవసరం ఉందని సూచించారు. అభివృద్ధి విషయంలో మీడియా పూర్తిగా సహకరిస్తుందని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఇంకా పలువురు నాయకులు కౌన్సిలర్లు తదితర అధికారులు మాట్లాడారు. చేసే పనిలో నాణ్యత ఉండాలని విమర్శలు ఎదుర్కోవద్దని అందరికీ ప్రయోజనాత్మకం చేకూరే విధంగా ఉండాలని పలువురు సూచించారు. చౌరస్తా సర్కిల్ లో చేపడుతున్న ప్రణాళికా చర్యలకు తమ వంతు సహకారం ఉంటుందని అందరు ఏకగ్రీవ తీర్మానం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో బీసీ డిక్లరేషన్ పేరుమీద ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి




**కేశంపేట జూలై 22 (ప్రజా జ్యోతి)** కేశంపేట భారతీ-య జనతా పార్టీ మండల ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో కామారెడ్డి లో బిసి డెకరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు %=% రఘురాం గౌడ్ అన్నారు ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అవుతున్న ఇచ్చిన హామీలకు దిక్కులేదని రు-ణమాఫీ పేరుతో రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు వెంటనే రైతులకు రైతుబరోస చెల్లించాలని అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా రైతులకు వర్తించేలా చేయాలని ఆలస్యం అయితే సమయం అయిపోతుంది కాబట్టి ఆగస్టు 15 వరకే పంటల బీమా సమయం ఉంది గనుక తొందరగా పంటలను సర్వే చేయించి రైతు బీమా అమలయ్యాల చూడాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా హామీలను వెంటనే నెరవేర్చాలని తాసిల్దార్ కార్యాలయంలో అజాం అలీ గారికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చోప్పరి నరసింహ ముదిరాజ్ మోటి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె అంజయ్య జిల్లా నాయకులు మధుసూదన్ గౌడ్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి కె ఉదయ్ కుమార్ ప్రధాన కార్యదర్శులు పద్మ కృష్ణయ్య తట్టేపల్లి నరసింహ చిలువేరు జంగయ్య ఉపాధ్యక్షులు కంచుకోట నరసింహ బాయిగడ్డ ఐలయ్య జైపాల్ రెడ్డి భక్తవత్సల్ ఆర్ రమేష్ పల్లె అశోక్ సూపర్ వెంకటేష్ సుందరాపురం అన్నపురెడ్డి మల్లారెడ్డి సతీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి అటోకు స్టిక్కర్‌లు తప్పనిసరి

– జిన్నారం సీఐ సుధీర్ కుమార్



**ప్రజాజ్యోతి/పటాన్ చెరు** ఆటోలకు తప్పనిసరిగా మై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కర్లు తప్పనిసరిగా అతికించాలని జిన్నారం సీఐ సుధీర్ కుమార్ తెలిపారు, సోమవారం రోజు జిన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్లతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ మై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కర్ల ద్వారా ప్రయాణికులకు ఆటో ప్రయాణంపై నమ్మకం కలగడంతో పాటు ఆపత్కాల సమయంలో పోలీసుల సహాయం త్వరగా అందుతుందన్నారు, ఆటో డ్రైవర్లు ప్రయాణికులతో అనుచితంగా వ్యవహరించిన వారి ప్రవర్తనలో అనుమానం కలిగిన ఆటో డ్రైవర్ సీటు వెనకాల ఉన్న క్యూఆర్ కోడ్ ను ప్రయాణికుల సెల్ ఫోన్ లో స్కాన్ చేస్తే డ్రైవర్ కు సంబంధించిన పూర్తి సమాచారం వస్తుందని దాని ఆధారంగా వారిపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయచ్చని తెలిపారు, జిన్నారం ఎస్సై నాగలక్ష్మి తో కలిసి ఆటోలకు స్టిక్కర్లను అతికించారు,ఈ పోలిస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి: కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



**మౌలాలి, జూలై 22, (ప్రజాజ్యోతి):** వినాయక్ నగర్ లైన్ నెంబర్ 30 లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె వినాయక్ నగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, కాలనీ వాసులను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్, కమ్యూనిటీ హాల్ మరమ్మత్తు, వీధి దీపాలు, ట్రాన్స్ ఫార్మర్ సమస్యలతో పాటుగా రాత్రుల్లో గంజాయి బాబుల అల్లరి పెరిగి పోయిందని తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు,కార్పొరేటర్ ను కోరారు. వారి సమస్యలు విన్న, కార్పొరేటర్ రాజ్యలక్ష్మి సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ఆయా సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాయి కిరణ్, ఉమేష్, నరసమ్మ, బాలమణి జంజీర్, బీజేపీ నాయకులు సాయి సురేష్, శ్రీకాంత్ యాదవ్, గోపాల్, శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ఆల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరిపై ఉండాలి

– కమలమ్మ, చంద్రమ్మ కాలనీలో బోనాల ఉత్సవాలను ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జులై 22 (ప్రజా జ్యోతి) :** బోనాల పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీ మరియు చంద్రమ్మ కాలనీలలో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి ముఖ్య అతిధిగా హాజరై బోనాల జాతరను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పాండుగౌడ్, ఏడుపాయల శ్రీనివాస్, పోశెట్టిగౌడ్, సంతోష్ బిరాదర్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



### వినాయక నగర్‌లో స్థానిక సమస్యలపై

## పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జులై 22 (ప్రజా జ్యోతి) :** బాలానగర్ డివిజన్ వినాయక్ నగర్ వాసులు గత కొన్ని రోజులుగా వర్షాకాలం వల్ల డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ కాలనీలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి బస్తీ, కాలనీలలోని వర్షాకాలంలో ఏర్పడే సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని అందించడానికి కృషి చేస్తున్నాను అని అన్నారు. అనంతరం భైరవ స్వామి గుడి వద్ద నూతన డ్రైనేజ్ లైన్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ ఈ మొహమ్మద్ రషీద్, వాటర్ వర్క్స్ సిబ్బంది తోపాటు స్థానికులు, సురేందర్ యాదవ్, ఎన్వి రత్నం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడికి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



**కూకట్ పల్లి, జులై 22 (ప్రజా జ్యోతి) :** సికింద్రబాద్ లోని ఎస్ డి రోడ్డు "ఆనంద్ వుడ్ క్రాఫ్ట్స్" అనే షాప్ లో సామ్యూల్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేస్తుండేవాడు. కంపెనీ లాస్ కావడంతో పని మానివేశాడు. సామ్యూల్ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ లక్ష రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన మిత్రుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడు సామ్యూల్ కు రావలసిన గ్రాడ్యుయేట్ లక్ష రూపాయలు ఇప్పించారు. కార్మికుడు సామ్యూల్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పక్క ప్రణాళికలు సిద్ధం చేయండి

– శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహన్ ను కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదరనగర్, వివేకానంద నగర్, అల్విన్ కాలనీ మరియు కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని కాలనీ, బస్తిలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పక్క ప్రణాళికాలు సిద్ధం చేయాలని జోనల్ కమీషనర్ ను కోరారు. శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశనిర్దేశంలో ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ మే-రకు శేరిలింగంపల్లి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం దక్కుతుంది

– మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జీ పట్నం సునీతా రెడ్డి

**కూకట్ పల్లి, జులై 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అందరికీ అవకాశాలు వస్తాయని ఎవరూ నిరుత్సాహ పడవద్దని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ పట్నం సునీతా రెడ్డి అన్నారు. మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూసాపేటలోని శ్రీనల్లపోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గా ఎల్లేష్ యాదవ్ ఇతర కార్యవర్గ సభ్యులు ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు. ఈ మేరకు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పోరాట పటిమతోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పార్టీ మీద ప్రతి కార్యకర్తకు హక్కు ఉందన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరికి అవకాశం వస్తుందన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ఆలయాలు ఆధ్యాత్మిక సేవా కేంద్రాలుగా ఉండాలన్నారు. ఆలయాల్లో ఎలాంటి రాజకీయాలకు తావు లేదన్నారు. నియోజకవర్గంలో ఎండోమెంట్ పరిధిలో 25 ఆలయాలు ఉన్నాయని, వీటన్నిటికీ త్వరలోనే కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ పండుగ ఇప్పుడే ప్రారంభమైందని, ముమ్ముందు ఇలాంటి పండగలు ఎన్నో జరుగుతాయన్నారు. ఆలయాలను మరింత అభివృద్ధి చేయాలని రమేష్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, పుష్పా రెడ్డి, ఏ, బి బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వేణు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము సంతోష్, రాఘవేంద్ర, సతీష్ గౌడ్, రేష్మ కార్యవర్గ సభ్యులు సుధాకర్, స్వరూప ముదిరాజ్, సత్యనారాయణ, కరక నర్సింగరావు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అల్విన్ కాలనీ డివిజన్ ప్రజలపైన అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

### – బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



కూకట్‌పల్లి, జులై 22 (ప్రజా జ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని అల్విన్ కాలనీ డివిజన్, మహంకాళి నగర్ లో బీజేపీ డివిజన్ ఉపాధ్యక్షులు ప్రవీణ్, బీజేవైఎం నాయకులు కిరణ్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫలహారం బండి ఊరేగింపు కు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు దయాకర్ తో కలిసి హాజరై తొట్టెల ఊరేగింపును ప్రారంభించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అల్విన్ కాలనీ డివిజన్ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖశాంతులతో, ఆరోగ్యంగా ఉండాలని అలాగే ఆర్థికంగా బలపడాలని అన్నారు.

# కోతుల బెడద నుంచి కాపాడండి

### – జిన్నారం తహశీల్దార్ కార్యాలయం ప్రక్కన ఉన్న కాలనీవాసుల ఆవేదన

ప్రజాజ్యోతి/పటాన్ చెరు జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందర ఉన్న కాలనీలో కోతుల బెడద అధికంగా ఉంది, సాయంత్రం పూట కాలనీలో ఆడుకుంటున్న చిన్నారులపై కోతులు ఒక్కసారిగా దాడి చేయడంతో చిన్నారులు భయాందోళనలకు గురయ్యారని, అక్కడనుండి వారు తప్పించుకోవడంతో ఎవరికి ఏమి కాలేదని కాలనీవాసులు తెలిపారు, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## నూతన్ చికెన్ సెంటర్ ప్రారంభించిన పామెన భీమ్ భరత్



షాబాద్ ప్రజా జ్యోతి (21.08.2014) షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామం లో మహమ్మద్ షరీఫ్ వారి నూతన చికెన్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు ఛింపుల సత్యనారాయణ రెడ్డి పాల్గొని నూతన చికెన్ షాప్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. యువత స్వయం ఉపాధితో ఎదగాలన్నారు. నాణ్యమైన చికెన్ ను ప్రజలకు అందించాలన్నారు న్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రన బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి,షేర్ అనంత రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.,.

## షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నూతన మెడికల్ ఆఫీసర్‌గా విజయ లక్ష్మి

### – ప్రజలకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటా

షాబాద్ ప్రజా జ్యోతి (21.08.2024) షాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి నూతన మెడికల్ ఆఫీసర్ గా విజయలక్ష్మి బాధ్యతలు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షాబాద్ మండలంలోని ప్రజలకు ఎల్ల వేలలా అందుబాటులో వుంటానని తెలిపారు. సిజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు సూచనలు తెలియజేస్త అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు జెరూష, సౌజన్య. శామ్ రావు, రాములు, జయమ్మ, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు..



# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

కుత్బుల్లాపూర్ జులై 22(ప్రజా జ్యోతి ) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ ఎల్లమ్మ బండ వాసులు అజిత్ సింగ్, కలియ సింగ్, లక్ష్మన్ సింగ్, బహదూర్ సింగ్, పవన్ కళ్యాణ్, వి.లోకేష్, కరీమ్, జై రామ్, రమేష్, ఆసిఫ్ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజమ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 132 కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎమెల్సీ శంభీపూర్ రాజు కలిసినా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు



కుత్బుల్లాపూర్ జులై 22(ప్రజా జ్యోతి ) తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి తమ కులానికి ఎన్నో రకాల హామీలు ఇచ్చినా కాంగ్రెస్ గవర్నమెంట్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ముదిరాజ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలసిందిగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కోరగా సానుకూలంగా స్పందించి వారి హామీలను ప్రభుత్వానికి చేరే వరకు కృషి చేస్తానని తెలియజేసారు .ఈ కార్యక్రమంలో చినంగి వెంకటేశం ముదిరాజ్, సత్యనారాయణ, ఏంబరి ఆంజనేయులు, శ్రీనివాస్, అశోక్ కుమార్, సురేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలలు గడుస్తున్న ప్రారంభం కానీ ఎస్సీ హాస్టల్

### – నిర్లక్ష్యం వహిస్తున్న ఏఎస్ డబ్ల్యూ ఓ వెంకట్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

### – ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్



చేవెళ్ల జులై 22(ప్రజా జ్యోతి): ప్రభుత్వ కళాశాలలో తరగతులు ప్రారంభించి రెండు నెలలు కావస్తున్న ఎస్సీ హాస్టల్ ను ప్రారంభించకపోవడం దారుణమని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అరుణ్ కుమార్ మండల అధ్యక్షుడు సాయి గణేష్ మాట్లాడుతూ... విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ కళాశాల వసతి గృహాన్ని ప్రారంభించని ఏ.ఎస్ డబ్లూఓ వెంకట్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ కళాశాల హాస్టల్లో పేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఆశ్రమం పొందుతున్నారని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటూ గత ఆరు సంవత్సరాలుగా స్థానిక వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారని ఈ విద్యా సంవత్సరం కళాశాల హాస్టల్ ను ప్రారంభించకుండా నిర్లక్ష్యంగా వెంకట్ వ్యవహరిస్తు పేద విద్యార్థులు ఎస్సీ విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని ఈ కుట్రను ఎస్ఎఫ్ఐ తీవ్రంగా పరిగణిస్తుందని అన్నారు. హాస్టల్లో ప్రారంభించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఏ ఎస్ డబ్ల్యూ ఓ వెంకట్ ను వెంటనే సస్పెండ్ చేయాలని లేని పక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా తలారి శ్రీనివాస్



మొయినాబాద్:జులై 22(ప్రజా జ్యోతి) భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శిగా మండల %×% పరిధిలోని చిన్నమంగళారం గ్రామానికి చెందిన తలారి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి నియమాక పత్రాన్ని సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి పార్టీలోని అన్ని విభాగాలు కష్టపడి పనిచేయాలని నర్సింహ్మారెడ్డి ఆయా పార్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలకు బొక్క నర్సింహ్మారెడ్డి సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం శ్రమించాలని శ్రేణులకు సూచించారు. తనపై నమ్మకంతో జిల్లా స్థాయిలో ఎస్సీ మోర్చా విభాగంలో బాధ్యతలు అప్పజెప్పిన జిల్లా పార్టీ పెద్దలకు తలారి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని ఈ సందర్భంగా తలారి శ్రీనివాస్ చెప్పారు.

# స్నేహితుని కుటుంబానికి చేయూత



మొయినాబాద్ జులై 22 ( ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు న్యాలటి కృష్ణ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఆదివారం సాయంత్రం అజీజ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1997 లో 10 వ తరగతి పూర్తి చేసుకున్న స్నేహితులు అందరూ కలిసి కృష్ణ కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. తనతో పాటు చదువుకున్న స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు.

# మెడికేర్ ఫార్మసీని ప్రారంభించిన భీమ్ భరత్

- యువత స్వశక్తితో ఎదగాలి - చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్





**చేవెళ్ల జూలై 22(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల కేంద్రంలో మెడికేర్ ఫార్మసీని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చింపుల సత్యనారాయణ రెడ్డి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మెడికేర్ ఫార్మసీ యజమానులు విజయ్ అజయ్ బ్రదర్స్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ నాణ్యమైన మందులను అందించాలని సూచించారు. యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలన్నారు. యువత స్వశక్తితో ఎదగాలన్నారు. అనంతరం భీమ్ భరత్ చింపుల సత్యనారాయణ ను షాప్ యజమానులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, మాజీ సర్పంచ్ అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపల్లి మాజీ సర్పంచ్ జంగారెడ్డి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, చేవెళ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మహమూద్, క్యూ న్యూస్ రిపోర్టర్ సత్యం, యాదయ్య, ఆనంద్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కొద్దిపాటి వర్షానికే జలమయమైన రోడ్లు

- కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నగరంలో గత రెండు మూడు రోజుల నుండి ఏడతెరపు లేకుండా పడుతున్న వర్షాల వల్ల హయత్ నగర్ డివిజన్ లోని సిద్ధి వినాయక కాలనీ లో కాలనీ రోడ్లపై నీరు నిలిచి కాలనీ వాసులకి వాహన దారులకి ఇబ్బందికరంగా మారిందని సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీని సందర్శించి వెంటనే రోడ్ల పై నిలిచి ఉన్న వర్షపు నీటిని లోతట్టు ప్రాంతాలకు వెళ్లే విధంగా ఏ ఈ చర్యలు చేపట్టాలని చంద్ర శేఖర్ గారికి తెలపడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడం వల్ల డివిజన్లోని చాలా కాలనీలో సీసీ రోడ్ల సదుపాయం లేకపోవడంతో వర్షాలు పడినప్పుడల్లా రోడ్లన్నీ బురదగా మారి డివిజన్ వాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు ఇప్పటికైనా హయత్ నగర్ డివిజన్ పై ప్రత్యేకమైన దృష్టి సారించి దశాల వారీగా డివిజన్ లోని ప్రతి కలనిలోనూ సీసీ రోడ్ల సదుపాయం ఏర్పాట్లు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకి వారు విజ్ఞప్తి చెయడం జరిగింది. అదేవిధంగా వర్షాల వల్ల డివిజన్ వాసులకి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తమకు సమాచారం తెలియజేయలని అన్నారు.

# కబ్జా చేస్తే ఊరుకునేది లేదు

- అభివృద్ధికి కొరకు ఎన్ని నిధులైన తీసుకొస్తా

- కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలో శివం హిల్స్ కాలనీ పార్క్ స్థలంలో నూతన వాటర్ బోర్లు వ్యయం:- 2.90 లక్షలతో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులు మరయు జిహెచ్ఎంసి అధికారంతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ శివారు ప్రాంతాల్లో ఉన్న పార్క్ స్థలాలు కబ్జాకు గురవుతున్నాయని జిహెచ్ఎంసి అధికారులకు ప్రహరీ గోడలు నిర్మిస్తున్నామని అన్నారు, అదేవిధంగా నిర్మించుకున్న పార్క్ స్థలంలో నూతన బోర్లు కూడా శాంక్షన్ చేసుకొని నూతన బోర్లను వేసుకోవడం జరుగుతుంది. వివిధ కాలనీలలో కబ్జాకు గురికాకుండా కాలనీ పార్క్ స్థలములలో సంక్షేమ సభ్యులే పార్క్ స్థలం అని బోర్డులను ఏర్పాటు చేయాలని సూచిస్తూ, ఇకనుండి పార్క్ స్థలాలను కబ్జా చేస్తే కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏ ఈ చంద్రశేఖర్, డబ్ల్యూ ఈ సీతారాం మరయు కాలనీ సంక్షేమ సభ్యులు ముకుంద రెడ్డి,మోహన్ రెడ్డి,సుధాకర్, రామలింగా రెడ్డి,రత్నాకర్, శ్రీనివాస్ రెడ్డి,కృష్ణారెడ్డి మరయు బిజెపి నాయకులు శ్రీధర్ రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, ఎల్లారెడ్డి కదారి యాదగిరి,పారంద సాయి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం పెగా ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ప్రారంభం

- ఇది యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్




**శేరిలింగంపల్లి,జూలై,22 (ప్రజాజ్యోతి):** ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం పెగా ఆధ్వర్యంలో యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్ ఇంటర్న్‌షిప్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. పెగా ప్రముఖ ఎంటర్‌ప్రైజెస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వర్క్‌ఫ్లో ఆటోమేషన్ ప్లాట్‌ఫారమ్ ప్రొవైడర్. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా భారత్‌లో సర్టిఫైడ్ సీనియర్ సిస్టమ్ ఆర్కిటెక్ట్ (సీఎస్ఎస్ఏ) ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ల నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యం. ఈ ప్రోగ్రామ్ కింద ఎంపిక చేసిన వంద మందికి పైగా సర్టిఫైడ్ సీనియర్ సిస్టమ్ ఆర్కిటెక్ట్ ధృవీకరణ పొందిన విద్యార్థుల కోసం నిర్దిష్ట ప్రోగ్రామ్‌లను రూపొందించడం,అధునాతన పెగా సాఫ్ట్‌వేర్ నైపుణ్యాలపై జ్ఞానాన్ని పెంపొందించడంపై దృష్టి సారించిందిక్లయింట్‌లకు అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులను సురక్షితంగా ఉంచడంలోనూ, వారి నియామకం, ఆన్‌బోర్డింగ్ ప్రక్రియలను క్రమబద్ధీకరించడంలోనూ ఈ ప్రోగ్రామ్ కీలక పాత్ర పోషిస్తుంది. పెగా క్లయింట్‌లు అకడమిక్ ప్రోగ్రామ్‌లతో మునుపటి అనుబంధాలను ఇష్టపడుతున్నారు. కొత్త దానిలో చురుకుగా పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారు. తద్వారా ప్రోగ్రామ్‌ని అధికారికంగా ప్రారంభించక ముందే ఆమోదించారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థులు తమ పెగా నైపుణ్యాలను పదును పెట్టడానికి రూపొందించిన పాఠ్యాంశాలను కూడా పొందుతారు. పెగా క్లయింట్ కమ్యూనిటీకి అమూల్యమైన వనరులను అందించడానికి శక్తివంతం చేస్తారు. నిర్దిష్ట శిక్షణ నుంచి అత్యాధునిక సాంకేతిక పోకడలు, ఫీల్డ్‌లోని ఉత్తమ అభ్యాసాల వరకు పెగా జెన్ఏఐ బ్లూప్రింట్‌లో శిక్షణ, డెవలపర్‌లకు అత్యంత డిమాండ్ ఉన్న ఏఐ నైపుణ్యాలతో సాధికారత కల్పించడం వంటి అంశాలను ఈ ప్రోగ్రామ్ కవర్ చేస్తుంది. ఈ సందర్భంగా వెరిజోన్ డైరెక్టర్ హరిణి శ్రీధర్ మాట్లాడుతూ యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్ అద్భుతంగా ఉందన్నారు. ఈ ఇంటర్న్‌షిప్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్ పెగా పురోగతిని సూచిస్తుందని తెలిపారు. ఇది అధిక నైపుణ్యం కలిగిన ఇంటర్న్‌లను ఆకర్షించడానికి వీలు కల్పిస్తుందన్నారు. భవిష్యత్తులో పెగాతోమా భాగస్వామ్యం కొనసాగాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కారెలోన్ సీనియర్ డైరెక్టర్ విశాల్ మహాజన్ మాట్లాడుతూ పెగా యూనివర్సిటీ అకడమిక్ ప్రోగ్రామ్‌తో భాగస్వామ్యం మా సిబ్బందిని వేగవంతం చేసిందన్నారు. శిక్షణ ఖర్చులను తగ్గించిందన్నారు. నైపుణ్యాల అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించిందని తెలిపారు. ఈ సందర్భంగా ఇండియాలోని పెగాసిస్టమ్స్ ప్లాట్‌ఫారమ్ ఇంజనీరింగ్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ ప్రెసిడెంట్ దీపక్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ భారతదేశంలో పెగా స్కిల్స్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను చూస్తున్నామని తెలిపారు. సాంకేతిక నైపుణ్యాల సవాళ్లను అధిగమించడానికి ప్రత్యేకంగా సన్నద్ధమయ్యామన్నారు. కొత్త ఆవిష్కరణల ఆగమనంతో ప్రతి సంస్థ సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు.

# ప్రభుత్వ భూములు కాపాడండి

- సామజిక ఉద్యమ కారుడు ముత్యాపాగ శ్రీశైలం

- రెవెన్యూ,పట్టణ ప్రణాళిక అధికారులపై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు..!

- నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములు అన్ని మాయం..!

- రెవెన్యూ, పట్టణ ప్రణాళిక శాఖలో అంతా అవినీతి మయం..!

- ప్రభుత్వ భూమిని కాపాడి ప్రజా అవసరాలకు ఉపయోగించాలని విజ్ఞప్తి

**కుత్బుల్లాపూర్ జులై 22(ప్రజా జ్యోతి )** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్, దుండిగల్,బాచుపల్లి మండలాల రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములు రోజు రోజుకి ఐస్ గడ్డల కరిగిపోతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ అధి కారులు. నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం, దేవేందర్ నగర్, మెట్కాన్ గూడ, సూరారం, చర్చిగాగిలాపూర్ నిజాంపేట్, బాచుపల్లి, బోరంపేట్, మల్లంపేట్, దుండిగల్, గండి మైసమ్మ,బహదూర్ పల్లి తదితర ప్రాంతాలలో మాయమవుతున్న ప్రభుత్వ భూముల. ఇక్కడి రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ భూములు కాపాడాల్సింది పోయి కంచ చేను మేస్తున్న చందంగా ప్రభుత్వ భూములు కబ్జా చేసి లక్షలు, కోట్లు దండుకుంటున్న భూకబ్జాదారుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు.. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, బాధ్యులపై క్రిమినల్, లాండ్ గ్రాబ్బింగ్ కేసులు నమోదు చేసి ప్రభుత్వ భూమిని తరువాతి తరాలకు ఉపయోగపడేలా చూడకుండా భూకబ్జాదారులకు వంత పాడుతున్నా ఇక్కడి రెవెన్యూ అధికారులపై



చర్యలు తీసుకొని ఇకనైనా ప్రభుత్వ భూములు కాపాడాలని కలెక్టర్ కు ఫిర్యాదు.

**టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోండి.**

కుత్బుల్లాపూర్ సర్కిల్, గాజులరామారం సర్కిల్ ,దుండిగల్ మున్సిపల్ పరిధిలో నిబంధనలను తుంగలో తొక్కి అడుగడుగునా అక్రమ నిర్మాణాలకు అండగా సంబంధిత అధికారులే వత్తాసు పలుకుతు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ భవన నిర్మాణదారులతో కుమ్మక్కై అంతా మేము చూసుకుంటాం అడిగింది ఇస్తే చాలు అంటూ అక్రమ వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికే కాకుండా ప్రభుత్వ ఆస్తులు సైతం అప్పనంగా అక్రమ భవన నిర్మాణదారులకు అప్పగిస్తున్నారంటూ అవినీతి టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ముత్యాపాగ శ్రీశైలం, నామా మోహన్, వాసాల సాయి తేజ తదితరులు ఫిర్యాదు చేశారు.

# తంగడపల్లి నుంచి శంకర్పల్లికి బస్సు సౌకర్యం ప్రారంభం

– జెండా ఊపి బస్సును ప్రారంభించిన అసెంబ్లీ ఇన్చార్జ్ భీమ్ భరత్





**చేవెళ్ల జూలై 22(ప్రజా జ్యోతి):** మూడు సంవత్సరాల క్రితం ఆగిపోయిన ఆర్టీసీ బస్సు సర్వీస్ ను చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ సహకారంతో తంగడపల్లి నుంచి శంకర్పల్లి వయా మడికట్టు సంకే పల్లి అంతప్పగూడెం పర్వేద గ్రామాలలో పునర్ ప్రారంభించారు. సోమవారం భీమ్ భరత్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనారాయణ స్థానిక నాయకులతో కలిసి ఆర్టిసి బస్సును ప్రారంభించి బస్సులో ప్రయాణం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు. ఆయా గ్రామాల ప్రజలు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఆర్టీసీ సిబ్బందికి సహకరించాలన్నారు. బస్సు ఏర్పాటుకు సహకరించిన భీమ్ భరత్ కు ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, నేషనల్ నాయకులు షేర్ అనంతరెడ్డి, శంకర్పల్లి మండలం మున్సిపల్ నాయకులు కౌన్సిలర్, యువజన కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కులసంఘాల అభ్యున్నతకి కృషి చేస్తాం: వి జగదీశ్వర్ గౌడ్

– సామాజిక సేవలో ఎల్లప్పుడూ ఆర్య వైశ్య సంఘం సభ్యులు ముందుంటారు



**శేరిలింగంపల్లి, జూలై22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ నీ కలిసి ప్రభుత్వం తరపున సంఘానికి భవన నిర్మాణానికి స్థలం కొరకు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ భూమి ఎక్కడైనా ఉంటే పరిశీలించి ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని,తనవంతు సహాయ సహకారాలు ఎల్లపుడు ఉంటాయని వివరించారు.పేద విద్యార్థుల చదువు కోసం ప్రభుత్వం స్కాలర్‌షిప్,ఫీజు రీయంబర్స్‌మెంట్,విదేశాల్లో చదువుకు 20 లక్షల రూపాయలను అందిస్తోందని గుర్తుచేశారు.సమాజం కోసం,సామాజిక సేవలో ఎల్లప్పుడూ ఆర్య వైశ్య సంఘం సభ్యులు ముందుంటారని కొనియాడారు.అనంతరం సంఘం నాయకులు జగదీశ్వర్ గౌడ్ ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ గుప్త,బచ్చు రాజు,వెంకటేష్ గుప్త,సందీప్,విష్ణు,ప్రభాకర్,వజ్ర లింగ గుప్త, పరమేష్ గుప్త, సత్యనారాయణ, శ్రీనివాస్ గుప్త, ప్రవీణ్ గుప్త,అశోక్ గుప్త,శ్రీధర్ బాబు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడి పుట్టినరోజు ఆలయానికి విరాళం



**చేవెళ్ల జూలై 22(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి చేవెళ్ల వాస్తవ్యులు అత్తిలి భాగ్యమ్మ తన కుమారుడు జగన్నాథ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 50వేల రూపాయలు దేవాలయ అర్చకులు అయ్యవారి వెంకటాచార్యులు, శేషాద్రి లకు అందజేశారు. అనంతరం దాతలను గ్రామస్తులు అభినందించి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ రెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అనుమతిలేని నిర్మాణాలను కూల్చివేయండి

– మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డీఎల్ పిఓ సాంబిరెడ్డి

**శామీర్ పేట్, జూలై 22,(ప్రజాజ్యోతి)** అనుమతి లేకుండా అక్రమంగా భవనాలు నిర్మిస్తే కూల్చివేయాలని డీఎల్ పి ఓ సాంబిరెడ్డి తెలిపారు. సోమవారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే నోటీసులు జారీ చేసి కూల్చివేతలు జరపాలని పంచాయతీ కార్యదర్శులకు డీఎల్ పి ఓ ఆదేశాలిచ్చారు. ఉమ్మడి శామీర్ పేట్ మండలంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న అక్రమ గెస్ట్ హౌస్ ల పై వచ్చిన పలు వార్తా కథనాలపై ఆయన స్పందించారు. అక్రమ కట్టడాలని సహించేది లేదని తెలిపారు. అక్రమ నిర్మాణాల పై నివేదికలు అందజేయాలనీ కార్యదర్శులకు ఆయన సూచించారు. నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# చందానగర్ సర్కిల్ పరిధిలో జోరుగా సెల్లార్ గుంతల తవ్వకాలు

– పట్టించుకోని జిహెచ్ఎంసి అధికారులు



**శేరిలింగంపల్లి, జూలై 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వర్షాకాలంలో ఎలాంటి సెల్లార్ గుంతలు తవ్వకూడదు అని ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని జీవో77 విడుదల చేశారు.కానీ అక్రమ నిర్మాణదారులు ఎలాంటి అనుమతులు లేకుండా పక్కనే ఉన్న భవనములకు ఎలాంటి సెట్ బ్యాక్ లు లేకుండా భారీగా సెల్లార్ గుంతలు తవ్వుతున్నారు ఇలా సెల్లార్ గుంతలు తవ్వడంతో పక్కనే ఉన్న భవనముల లకు భారీ ప్రమాదాలు జరిగే అవకాశం ఎంతైనా ఉంది మరి ఈ నాలుగు రోజుల నుండి రోజు వర్షం కురు- స్తూనే ఉన్నది మన అదృష్టం ఎలాంటి ప్రమాదాలు జరగలేవు ముఖ్యంగా నారావారి తోట 100 ఫీట్ రోడ్డులో డీల్ ప్రైమ్ ం అనే సిమెంటు షాపు పక్కన బారి సెల్లార్ గుంత తీయడం జరిగింది. ఇట్టి సెల్లార్ గుంత కారణంగా పక్కనే ఉన్న సిమెంట్ షాపు రూము కూడా కుంగిపోయి రూము కింద మట్టి కులడం జరిగింది ప్రమాదపు అంచులలో ఉంది సిమెంట్ షాపు రూము మరియు రోడ్ సైడ్ కూడా మట్టి కూలిపోతుంది అలాగే శ్రీరామ్ నగర్ ఏ బ్లాక్ లో బొటానికల్ పార్క్ వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఎలాంటి అనుమతులు లేకుండా చిన్న చిన్న స్థలాలలో లోతుగా సెల్లార్ గుంతలు తీయడం జరిగింది పక్కనే ఇలాంటి అనుమతులు లేని ఏడు ఎనిమిది అంతస్తుల భవనములు కూడా ఉన్నవి జరగరాని ప్రమాదం జరిగినచో చాలామంది ప్రజలకు ప్రమాదం జరిగే అవకాశం ఎంతైనా ఉంది కావున ఈ వర్షాకాలం వెళ్లేంతవరకు ఎలాంటి సెల్లార్ గుంతలు తీయకుండా జిహెచ్ఎంసి అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజల కోసం ప్రజల పక్షాన కోరుతున్న మీ మిద్దెల మల్లారెడ్డి.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించండి

– వేతనాల కోసం కలెక్టర్ డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

– స్పందించిన కలెక్టర్ జిల్లా విద్యాధికారికి సమస్యలు పరిష్కరించాలని ఆదేశం



**చేవెళ్ల జూలై 22(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లాలోని మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అయిన వ్యాయామ ఉపాధ్యాయులు కంప్యూటర్ ఆపరేటర్ ఆఫీస్ సబార్డినేట్ నైట్ వాచ్మెన్ లకు నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదని వాపోయారు. సోమవారం పెండింగ్ వేతనాల కోసం కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అసలే చాలీచాలని వేతనాలు అందులో కటింగులు ఇంకా కరెక్ట్ టైం కు వేతనాలు చేతి కందక కుటుంబ పోషణకు ఇబ్బంది ఉందని ఆగస్టు కావస్తున్న పిల్లలకు స్కూల్ ఫీజు బట్టలు నోట్ బుక్స్ కొనలేని పరిస్థితిలో ఉన్నామని స్కూల్ కు పిల్లలను పంపడానికి బస్సుల కోసం అప్పులు చేసి మరి పంపిస్తున్నామని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. టైం కు జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నామని మా సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తమకు తగిన న్యాయం చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా జాయింట్ కలెక్టర్ స్పందించి జిల్లా విద్యాధికారికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. సమస్యలను విని సమస్య పరిష్కారం కొరకు కృషి చేసిన కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, శేఖర్, రాజేందర్ రెడ్డి, నవనీత, వేద ప్రకాష్, రాధాకృష్ణ, శివ, ఉపేందర్, జంగయ్య, మల్లేష్, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలి

ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు బాష

తహసిల్దార్ కార్యాలయం వద్ద బిజెపి నాయకుల వినతి



**యాచారం, జులై 22 (ప్రజాజ్యోతి):** బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి రెడ్డి బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీ డిక్లరేషన్ ఆమలు చేయాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు భాష అన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర పార్టీ పిలుపు మే- రకు సోమవారం తహసీల్దార్ కార్యాలయ అధికారులకు బిజెపి నాయకులు వినతి అందజేశారు. అనంతరం భాష మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు అమలు చేసి బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ఎనిమిది నెలలు గడుస్తుందని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. నామమాత్రంగా రైతు రుణమాఫీ అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం.. రు- ణమాఫీ పేరిట కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తింపజేసే మిగతా రైతుల విషయంలో చేతులు దులుపుకునేలా వ్యవహరిస్తుందన్నారు.

రైతులపై నిజంగా ప్రేమ ఉంటే ఏకకాలంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పల్లపు నరేష్, నాయకులు నాగని యాదయ్య, గొల్లపల్లి జంగయ్య గౌడ్, గోగికారు రమేష్, పగడాల శ్రీశైలం, శాంతి కుమార్, రాయి కంటి విజయకుమార్, ముంత జంగయ్య, నాగరాజు, సంతోష్ గుప్తా, బన్నె శివ తదితరులు ఉన్నారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి – రైతు రుణమాఫీ సభ.. పలువురు రైతులకు సన్మానం
- రైతు సంక్షేమం కోసం రుణమాఫీ మహత్తరమైనది – ధరణి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం
- వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుసంధానం – అర్హులైన రైతులందరికీ విడతల వారీగా రుణమాఫీ
- రైతు సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెసేతర పార్టీలు







**యాచారం, జులై 22 (ప్రజాజ్యోతి):** రైతును రాజును చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు, ధరణి కమిటీ సభ్యుడు ముదిరెడ్డి కోదండ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కోదండ రెడ్డి ఆధ్వర్యంలో డిఎస్ఆర్ గార్డెన్ లో రైతు రుణమాఫీ సభ నిర్వహించారు. అంతకన్నా ముందు మహాత్మా గాంధీ, అంబేద్కర్, చాకలి ఐలమ్మ, రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం రుణమాఫీ సభలో పలువురి రైతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..తెలంగాణలో అన్నదాతల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది మాములు పని కాదని రైతు రుణమాఫీ మహత్తరమైన చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. దేశంలో కాంగ్రెసేతర పార్టీలు పరిపాలన చేశాయని రైతులను ఆదుకునే చర్యలు చేపట్టకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే విషయంలో రూ. 7 కోట్లు ఇవ్వకుండా ఎగనామం పెట్టిందని విమర్శించారు. ఇకముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజుగానే చూసుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వంలో ధరణి పేరుతో రైతుల సమస్యలు రెట్టింపు అయ్యాయని ధరణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. రాబోయే రోజుల్లో ధరణి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేసే విధంగా ప్రభుత్వంతో చర్చిస్తామని ఆయన రైతులకు వివరించారు. ఆగస్టు 15 లోపు అర్హులైన రైతులందరికీ విడతల వారీగా ప్రభుత్వం రుణమాఫీని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ విషయంపై రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ సంపత్, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, ధరణి కమిటీ సభ్యులు భూమి సునీల్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్, ప్రవీణ్, జనార్ధన్, రంగారెడ్డి, దేంది రామిరెడ్డి, ఉప్పల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ తోటకూర అజయ్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**శామీర్ పేట, జులై 22 (ప్రజాజ్యోతి)** బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం బోడుప్పల్ లోని మేయర్ అజయ్ యాదవ్ నివాసానికి మండల కేంద్రం మూడుచింతలపల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. మూడుచింతలపల్లి మండలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా నామినేషన్ వేసి బొడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ లక్ష్మరెడ్డి, జెర్రిపోతుల నర్సింలు, వంగ వెంకటరమణ రెడ్డి, భూపాల్ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ గౌడ్, హరిబాబు గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ర్యకాల శ్రీకాంత్ గౌడ్, మురళి యాదవ్, ఎం. బాలరాజ్, ఎం. రాజు, శ్రీకాంత్ నాయక్, రజనీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు రైతు బీమా పథకంకు దరఖాస్తు చేసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి



**శామీర్ పేట్, జులై 22(ప్రజాజ్యోతి)** కొత్త పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకం కు దరఖాస్తు చేసుకోవాలని మూడు చింతలపల్లి మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి సోమవారం తెలిపారు. రైతు భీమా పథకం 2024 సంవత్సరానికి గాను కొత్తగా పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ 28, 2024 వరకు పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులు దీనికి అర్హులని చెప్పారు. ఈ ధరఖాస్తుకు ఆగష్టు 5 చివరి తేదని, రైతుభీమాకు ధరఖాస్తు చేసుకోనే రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, ధరకాస్తు ఫారం మూడుచింతలపల్లి రైతు వేదికలో ఇవ్వాలని చెప్పారు. ఈ పథకానికి ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు గల రైతులు అర్హులన్నారు. గతంలో భీమా ఉన్న రైతులు మరలా ధరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని తెలిపారు. ఏమైనా మార్పులు చేసుకోదలిసిన వారు ఈనెల 30 లోగా చేసు కోవాలని సూచించారు. కొత్తగా పాసుపుస్తకాలు పొందిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బిసి డిక్లరేషన్‌ను వెంటనే అమలు పరచాలి



**శామీర్ పేట్, జులై 22 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి ఎన్నికల ప్రచారసభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలని ఉమ్మడి శామీర్ పేట మండల బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొంగ బాలకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం శామీర్ పేట మండల తాసిల్దార్ యాదగిరి రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్‌ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో అమలు పరుస్తామని చెప్పి మాట తప్పిందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తో పాటు బీసీ సబ్ ప్లాన్‌ను తొలి అసెంబ్లీ సమావేశాల్లోనే అమలు తెస్తామని చెప్పారని, వెంటనే అమలు చేయాలని కోరారు. అలాగే బీసీల అభివృద్ధికి ఏటా రూ. 20 వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు ఖర్చు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతీ జిల్లాకు బీసీ భవన్ ఇస్తానని మాట ఇచ్చిన కాంగ్రెస్ తక్షణమే అమలు చేయాలని, అర్హులైన బీసీలకు రుణాలు అందించాలన్నారు. ప్రతీ మండలానికి బీసీ గురుకులం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చిన కాంగ్రెస్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీమసాని విజయ్ కుమార్, హైమారెడ్డి, పట్నం నర్సింహారెడ్డి, కీసరి నర్సింగరావు, తుంకి భాస్కర్, రాణి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

- పేట్ బషీరాబాద్ ఏసిపి రాములు
- డ్రగ్స్ నిర్మూలనపై కళాశాల విద్యార్థులకు అవగాహన



**శామీర్ పేట్, జులై 22(ప్రజాజ్యోతి)** యువత డ్రగ్స్‌కు బానిస కావద్దనీ పేట్ బషీరాబాద్ ఏసిపి రాములు పిలుపునిచ్చారు. శామీర్‌పేట మండలం ఉప్పరపల్లి పరిధిలోని ఎక్సెలెన్సియా కళాశాలలో శామీర్ పేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాములు మాట్లాడుతూ మహమ్మారి మాదక ద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడానికి యువత, విద్యార్థులు ముందుకు రావాలని సూచించారు. ఈ మాదకద్రవ్యాలతో యువత పెడదారిన పడటంతో పాటు ఆరోగ్యం క్షీణిస్తుందని చెప్పారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడితే వాళ్ల జీవితం పూర్తిగా నాశనం అవుతుందని తెలిపారు. ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న, వాడుతున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చెప్పారు. మాదకద్రవ్యాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో 250 మంది విద్యార్థులకు ఆడియో, వీడియో పరికరాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హారిక, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు వలలో చిక్కిన అవినీతి తిమిగలం

- లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన దమ్మాయిగూడ కమిషనర్ రాజమల్లయ్య




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజా జ్యోతి జూలై 22:** ఇంజక్షన్ ఆర్డర్ కు కౌంటర్ పిటిషన్ దాఖలు చేసేందుకు లంచం తీసుకుంటున్న దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ మీడియాతో వెల్లడించిన వివరాల ప్రకారం... హైదరాబాద్ రాంనగర్ ప్రాంతానికి చెందిన ఎన్నిశెట్టీ సుదర్శన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల దమ్మాయిగూడ మున్సిపాలిటీ బండ్లగూడలో ఒక రైస్ మిల్, మూడు గుంటల భూమి ఉందని ఆ మూడు గుంటల భూమి, పక్కన వ్యక్తితో వివాదంలో ఉన్నదని ఆ భూమి పై కోర్టులో కేసు వెయ్యగా విచారణ జరుగుతుందని, ఆ భూమిలో పక్క అతను కాంపౌండ్ వాల్ కట్టడం జరిగిందని ఆ కాంపౌండ్ వాల్ కట్టడం వల్ల సుదర్శన్ రైస్ మిల్లుకు వెళ్లడానికి దారి లేకుండా పోయిందని దానితో అతను ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఆ గోడ కొంత భాగము ప్రభుత్వ భూమిలో ఉందని కొందరు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా, ఈ ఫిర్యాదు ఆధారంగా చేసుకొని మున్సిపల్ అధికారులు విచారణ చేయగా ఆ గోడ ప్రభుత్వ భూమిలో కట్టారని నిర్ధారణకు రాగ మున్సిపల్ అధికారుల గోడను కూల్చివేయడం జరిగింది. ఆ గోడ కట్టిన వ్యక్తి కోర్టుకు వెళ్లి ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొని మళ్ళీ గోడ కట్టడం జరిగిందనీ, దీనితో పిర్యాదు దారుడు మున్సిపల్ వారిని భాగస్వామ్యం చేస్తు మళ్లీ కోర్టుకు వెళ్లి అతను తెచ్చుకున్న కోర్ట్ ఆర్డర్ ను క్యాన్సల్ చేస్తే మళ్లీ మున్సిపాలిటీ అధికారుల ద్వారా ఆ గోడను తొలగించవచ్చని ఉద్దేశంతో ఆ కౌంటర్ ని మున్సిపాలిటీ నుండి ఫైల్ చేయడానికి 50వేల రూపాయలను కమిషనర్ రాజ మల్లయ్య డిమాండ్ చేయడం జరిగిందని, దినిలో భాగంగా మొదటగా 20 వేల రూపాయలు 15 రోజుల క్రితమే ఇవ్వడం జరిగిందని, మిగతా 30 వేల రూపాయలను సోమవారం ఇస్తుండగా పట్టుకున్నమని ఏసీబీ అధికారి ఆనంద్ తెలిపారు. కమిషనర్ రాజమల్లయ్య ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇందులో ఇంకా ఎవరైనా భాగస్వామిగా ఉన్నారా అనే కోణంలో విచారణ చేసి వారిపై కూడా చర్యలు చేపడతామని తెలిపారు.

## విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు

శామీర్ పేట్, జూలై 22, (ప్రజాజ్యోతి)

విషజ్వరాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసర ప్రాంతాల్లో శుభ్రతను పాటించాలని తూముకుంట మున్సిపాలిటీ చైర్మన్ కారంగుల రాజేశ్వర్ రావు అన్నారు. సోమవారం శామీర్ పేట్ మండలం తుంకుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత విషయంలో ప్రతి ఒక్కరు భాధ్యతగా వ్యవహరించాలన్నారు. వార్డుల్లోని ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించి వర్షపు నీరు నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ పరిధిలో మెడికల్, మున్సిపల్, మెప్మా



(ఎం ఈ పి ఎం ఎ) వారితో సంయుక్తముగా ఫీవర్ సర్వే చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రజలు చెత్తను ఆరుబయట, రోడ్ల పై, చేరువులలో వేయకుండా కేవలం స్వచ్ఛ ఆటోలకే వేసేలా మున్సిపల్ సిబ్బంది చూడాలని తెలిపారు. నీరు నిలువ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేయాలని, చుట్టు బ్లీచింగ్ పౌడర్ చల్లాల్లని ఆదేశించారు. ప్రస్తుత వర్షాలు కురుస్తున్నందున ప్రజలు విద్యుత్ స్థంబాల వద్దకు వెళ్లరాదని, వాటిని తాకరాదని తెలిపారు. చెరువుల వద్ద, రోడ్ల పైన చెత్త వేస్తే జరిమానా విదిస్తామని హెచ్చరించారు. రోడ్ల పై స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించి రోడ్లకు ఇరువైపులా ఉన్న చెత్తను వెంటనే తొలగిస్తామని చెప్పారు. ఒక ప్రత్యేక షెడ్యుల్ తయారు చేసి అన్ని ప్రభుత్వ విభాగాలతో సంయుక్తముగా ప్రతి రోజు ఒక వార్డులో పర్యటించి స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుత వర్షాభావ పరిస్తితుల్లో విపత్తులను ఎదుర్కొనడానికి ప్రత్యేక ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేసి నిరంతరమూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,
మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఆర్ ఐ భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రేణుక, కార్యాలయ వార్డు ఆఫీసర్లు, జవాన్లు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ డిక్లరేషన్ ని వెంటనే అమలుపరచాలి : వీకే మహేష్

నేరేడ్ మెట్, జూలై 22, (ప్రజాజ్యోతి):

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో కామారెడ్డి ఎన్నికల సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ ను వెంటనే అమలు పరచాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ కోరారు. సోమవారం ఓబీసీ మోర్చా మల్కాజిగిరి అసెంబ్లీ కన్వీనర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన, బీజేపీ నాయకులతో తరలి వెళ్లి, మల్కాజిగిరి మండల తహాసీల్దార్ సీతారాంను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 రోజుల్లో బీసీ డిక్లరేషన్ ని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.
,అధికారాన్ని చేజిక్కించుకున్న తరువాత రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ అటకెక్కించారని విమర్శించారు. ఇకనైనా బీసీ డిక్లరేషన్ ని వెంటనే అమలుపరచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చాజిల్లా అధ్యక్షులు జేవీఎన్ మంగేష్, కార్పొరేటర్లు క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీత శేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ గౌలికర్ ఆనంద్, బీజేపీ మల్కాజిగిరి కన్వీనర్ డీఎన్.వెంకటేష్, చింతకుంట విఠోబా,ధనలక్ష్మి, మేకల మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు




# మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ.పదివేల కోట్లు ఇవ్వండి

మేయిన్ పేజీ తరువాయి..

పరిరక్షణ, అభివృద్ధికి కేంద్రం యోచిస్తున్నందున మూసీలో కలిసే మురికి నీటి శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు కోట్లు కేటాయించాలని కోరారు. గోదావరి జలాలను ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లతో నింపేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టులకు రూ.6 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రెండు చెరువులను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్ నీటి ఇబ్బందులు తీరడంతో పాటు మూసీ నది పునరుజ్జీవనానికి తోడ్పడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. జల్ జీవన్ మిషన్ కింద తెలంగాణకు నిధులు విడుదల చేయాలని జల్‌శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2019 లెక్కల ప్రకారం జల్‌జీవన్ మిషన్ కింద రాష్ట్రంలో 77.60 శాతం ఇళ్లకు నల్లా నీరు అందుతోందని, ఇటీవల తాము చేపట్టిన సర్వేలో 7.85 లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని తేలిందని వివరించారు. ఆ ఇళ్లతో పాటు పీఎంఏవై (అర్బన్), (రూరల్) కింద చేపట్టే ఇళ్లకు నల్లా కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని, ఇందుకు మొత్తంగా రూ.16,100 కోట్లు అవసరమవుతాయని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. 2019లో జల్‌జీవన్ మిషన్ ప్రారంభించినా నేటి వరకు రాష్టానికి నిధులు ఇవ్వలేదని, ఈ ఏడాది నుంచి నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రిని కోరారు. తెలంగాణలో రూ.500కే గ్యాస్ సరఫరాకు సంబంధించిన సబ్సిడీని ముందుగానే ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు (ఓఎంసీ) చెల్లించే సదుపాయాన్ని కల్పించాలని పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి పూరీని పార్లమెంట్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకంలో భాగంగా తమ ప్రభుత్వం రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. తాము ముందుగానే సబ్సిడీ చెల్లిస్తామని.. రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని గ్యాస్ ఏజెన్సీలను గతంలోనే కోరినా సానుకూలత వ్యక్తం కాలేదన్నారు. ప్రస్తుతం వినియోగదారులు సిలెండర్‌కు పూర్తిగా డబ్బులు చెల్లించిన తర్వాత సబ్సిడీ అందుతుండడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్లకు చెందిన సబ్సిడీని ముందుగానే ఓఎంసీలకు చెల్లించేందుకు అవకాశం కల్పించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే వినియోగదారులు రూ.500 చెల్లించి సిలిండర్ తీసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ముందుగానే రాయితీని తాము ఓఎంసీలకు చెల్లిస్తున్నందున ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. అలా వీలుకాని పక్షంలో వినియోగదారులకు తమ ప్రభుత్వం చెల్లించే సబ్సిడీని 48 గంటల్లోపు అందేలా చూడాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ధాన్యం సేకరణ, బియ్యం సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నుంచి రావల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి సోమవారం కలిశారు. 2014-15 ఖరీఫ్ కాలంలో అదనపు లెవీ సేకరణకు సంబంధించి రూ. 1468.94 కోట్ల రాయితీని పెండింగ్‌లో పెట్టారని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. అందుకు సంబంధించిన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని గుర్తు చేశారు.
అందువలన బకాయిపడిన ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన కింద 2021 మే నుంచి 2022 మార్చి వరకు సరఫరా చేసిన 89,987.730 మెట్రిక్ టన్నుల బియ్యానికి సంబంధించిన ఉత్తర్వులను ధ్రువీకరించుకొని అందుకు సంబంధించిన బకాయిలు రూ.343.27 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రి పూరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.
అలాగే 2021 మే నుంచి 2022 మార్చి వరకు నాన్ ఎన్ఎఫ్ఎస్ఎ (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్) కింద పంపిణీ చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ.79.09 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వెంట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఖమ్మం, జహీరాబాద్ ఎంపీలు రామసహాయం రఘురామిరెడ్డి, సురేష్ షెట్కార్, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఢిల్లీలో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ ఉన్నారు.



## హైటెక్స్ వేదికగా డీప్ మేళా 2024

– ఆగస్టు 2 నుండి 4వరకు ప్రదర్శన

– ఎగ్జిబిషన్ నిర్వహణకు సిద్దమైన డిఎంసి

**సోమాజిగూడ,జులై22(ప్రజాజ్యోతి) :**

నిరుపేద మహిళలకు తోడ్పాటు అందించడానికి, పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి హైటెక్స్ వేదికగా డీప్ మేళా2024ను అంకితం చేస్తున్నామని దీప్శిఖా మహిళా క్లబ్ అధ్యక్షురాలు రాధిక మలానీ తెలిపారు. సోమవారం సోమాజిగూడ లోని ఓ కార్యక్రమంలో దీప్శిఖా మహిళా క్లబ్ సభ్యులు డీప్ మేళా2024 పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. దీప్శిఖా మహిళా క్లబ్ అనేది హైదరాబాద్‌లో ఉన్న ప్రముఖ మహిళా దాతృత్వ సాంఘిక సంక్షేమ సంస్థ అన్నారు.
1987 నుండి దీప్శిఖ మహిళా క్లబ్ కన్యా గురుకుల ఉన్నత పాఠశాలను నిర్వహిస్తోందని,సుమారు 1700 మంది పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తోందన్నారు. అధ్యక్షురాలు రాధికా మలానీ నేతృత్వంలో క్లబ్ సభ్యులు దీప్ మేళాకు సిద్ధమయ్యారన్నారు. 3 దశాబ్దాల నుండి వారి వార్షిక 3రోజుల నిధుల సేకరణ ప్రదర్శనతో ఏడాది పొడవునా అంకితభావంతో, స్థానిక పారిశ్రామికవేత్తల సహకారంతో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద కార్యక్రమాలకు కేటాయిస్తామని తెలిపారు. ఈ వార్షిక ఈవెంట్ ఎలైట్ జ్యువెలరీ, డిజైనర్ వేర్, హస్తకళలు, జీవనశైలి కళాఖండాలు, బహుమతి, పోషకాహార గృహోపకరణాలు, చర్మ సంరక్షణ మొదలైన ఉత్పత్తులతో డీప్ మేళా 2024ను హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వేదికగా 2ఆగస్టు 2024 నుండి 4ఆగస్టు 2024వరకు ఉదయం 10గంటల నుండి రాత్రి 8గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరవాసులను కోరారు.

## రాహుల్‌తో సిఎం, మంత్రుల భేటీ

మేయిన్ పేజీ తరువాయి..

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల అమలు తీరును వారికి వివరించినట్లు భట్టి చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ హామీల అమలుతీరు విధానాన్ని అగ్రనేతలకు వివరించామని తెలిపారు. తంలో గ్యాస్ కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే ఖాతాదారుల అకౌంట్లలో సబ్సిడీ పడేదన్నారు. ప్రస్తుతం దీని కోసం ప్రభుత్వ ఖాతాలో ముందుగానే రూ.10 కోట్లు డిపాజిట్ చేసినట్లు వివరించినట్లు చెప్పారు. రూ.500రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని, భవిష్యత్తులో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయబోతున్నట్లు చెప్పామన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి తెలంగాణ పీసీసీ తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. రాహుల్ గాంధీని త్వరలో రాష్టానికి రావాలని ఆహ్వానించినట్లు డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు.



## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

### సమీక్షా సమావేశంలో అధికారులకు 'ఎమ్మెల్యే' ఆదేశాలు

**మల్కాజిగిరి, జూలై 22, (ప్రజాజ్యోతి):**
మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్థానిక




ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం ఆయన మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ కార్యాలయంలో వివిధ విభాగాల కు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మీర్జాలగూడలో బాక్స్ డ్రైనేజీ, మౌలాలి సాధుల్లానగర్ లో అండర్ డ్రైనేజీ, మారుతీనగర్ మెయిన్ రోడ్డు, స్వర్ణాంధ్ర ఫేస్ 2 లో బాక్స్ డ్రైన్ తదితర అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులపై శ్రద్ధ చూపి త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధన తొలగించాలి

**జగదేవపూర్: జూలై22 (ప్రజాజ్యోతి)**
సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడం హర్షనీయమని, రేషన్ కార్డు నిబంధన తొలగించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు, జిల్లా



మాజీ కార్యదర్శి బట్టు దయానంద్ రెడ్డి అన్నారు. సోమవారం తిగుల్ గ్రామంలో సిపిఐ భవనంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడం అభినందనీయమని తెలిపారు. కానీ రేషన్ కార్డు నిబంధనలు వల్ల రైతులకు నష్టం జరుగుతుందని, రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం హయాం నుండి కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వలేదని, దీంతో నేటికి ఉమ్మడి రేషన్ కార్డులే ఉన్నాయని చెప్పారు. దీంతో ఉమ్మడి కుటుంబాలకు రుణమాఫీ వర్తించకుండా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 2014-2018 సంవత్సరంలో రుణాలు తీసుకున్న రైతులకు చాలామందికి రీషెడ్యూల్ చేశారని, దీంతో రైతులకు నష్టం జరిగిందన్నారు. రీ షెడ్యూల్ ఉన్న కుటుంబంలో అర్హులైన వారికి రుణమాఫీ వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన సిపిఐ అండగా ఉంటామని, పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ్మారెడ్డి, మల్లారెడ్డి, బిక్షపతి, కరుణాకర్ రెడ్డి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**చిన్నకోడూర్ ,జూలై 22 (ప్రజా జ్యోతి):**
2 లక్షల రుణమాఫీతో రైతులకు సీఎం రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు అయ్యాడని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అసెంబ్లీ కోఆర్డినేటర్ బత్తుల మల్లేశం అన్నాడు సోమవారం మండల పరిధిలోని గోనెపల్లి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి కి, సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల చిత్రపటానికి క్షీరాభిక్షం చేశారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, లింగం ,రత్నయ్య భూపతి, నారాయణ, కనకయ్య ఎల్లయ్య, మల్లేశం ,రాములు,మధు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేడు దాశరథి కృష్ణమాచార్యులు జయంతి సందర్భంగా ప్రత్యేకం

### మహాకవి దాశరథితెలంగాణ ఆత్మ గౌరవ పీడిత గర్జన కవిత్వం
### దాశరథిహృదయంహిమఖండం దాశరథి కవిత్వంఒక అగ్నిగుండం
### ప్రజావిముక్తిఉద్యమంలోబద్ధలైన అగ్నిపర్వతం
### నా తెలంగాణ కోటి రత్నాలవీణ శ్రుతిలో కావ్యగానం

చెన్నూరి అన్వేషి
ప్రత్యేక ప్రతినిధి ప్రజాజ్యోతి

మహాకవి దాశరథితెలంగాణ ఆత్మగౌరవ కవిత్వంతో ఆధునిక తెలుగు సాహిత్యాన్ని తేజోవంతం చేసిన మహా కవి దాశరథి కృష్ణమాచార్యులు. దాశరథి హృదయం హిమఖండం. దాశరథి కవిత్వం ఒక అగ్నిగుండం. ప్రజావిముక్తి ఉద్యమంలో బద్ధలైన అగ్నిపర్వతంలా ఆయన కలమెత్తి గళమెత్తి గర్జించాడు. వైతాళిక గీతావళితో భూగోళానికి అగ్గిపెట్టి తిమిరంతో సమరం సాగించాడు. 'పీడిత ప్రజావాణికి మైక్ అమర్చి' కోటి రత్నాలవీణ శ్రుతిలో కావ్యగానం చేశాడు.

'ఏ కంటిలోనూ కన్నీటి చుక్క కనిపించని ఆదర్శ సమాజం రచయిత ధ్యేయం కావాలని' పిలుపునిచ్చిన దాశరథి ఈ సమున్నత ఆశయసాధన కోసం తన సాహిత్యాన్ని అంకితం చేశాడు. పద్యం, గేయం, వచన కవిత, అనువాదం, రుబాయీ లాంటి భిన్న ప్రక్రియల్లో దాశరథి మిన్నగా రాణించాడు. ప్రాంతదర్శి కానివాడు క్రాంతదర్శి కాలేడు అన్నట్టుగా, తన ప్రాంత నైసర్గిక,భౌగోళిక,సాంస్కృతిక వైభవ ప్రాభవాలను కవిత్వంలో దాశరథి రసరమ్యంగా రాశిపోశాడు. వాసిగాంచిన తెలంగాణ ప్రశస్తిని సగర్వంగా చాటిచెప్పాడు.

సంప్రదాయ వైష్ణవ కుటుంబంలో జన్మించిన దాశరథి, సాయుధ విప్లవ పోరాట స్ఫూర్తితో కుల మత పరిమితులను ఛేదించుకొని ప్రగతిశీల పథంలో ముందుకు సాగిపోయాడు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ వంటి సంస్థల సాంగత్యంలో ఆనాటి నైజాం రాజ్యంలో జాగీర్దారుల, జమీందారుల దౌర్జన్యాలను, రజాకారుల రక్తదాహాన్ని ధిక్కరించి సాంస్కృతిక సమరం చేశాడు. నిజాం నియంతృత్వ ధోరణికి, దమననీతికి వ్యతిరేకంగా పన్నెండేండ్ల ప్రాయంలోనే దాశరథి పదునైన పద్యాస్త్రాలను సంధించాడు. కవి సమ్మేళనం జరుగుతున్న సభా వేదికను శత్రువులు తగలబెట్టినా లెక్కచేయకుండా ఆ నిప్పురవ్వల నడుమ నిలబడి వీరోచితంగా కవితా పఠనం చేసిన ధీరోదాత్తుడు దాశరథి. జాతీయోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటాల ఎరుకతో దేశభక్తిని, నిజాం రాష్ట్ర ప్రజల దాస్యవిముక్తిని, శ్రమజీవుల త్యాగాలను దాశరథి అద్భుతంగా కవిత్వీకరించాడు.

రైతు కూలీల కష్టనష్టాలను వేయి కన్నులతో పరిశీలించి వారి కన్నీటిని కలం గుండెల్లోకి వొంపుకొని కావ్యా లు రాశాడు. 'అనాథుడికి ఆగర్భ శ్రీనాథుడికి' అనాదిగా సాగుతున్న అనంత సంగ్రామాన్ని వర్ణించాడు. దేవుళ్లను దయ్యాలను వేడనని, ధనరాజుకు, రారాజుకు ఓడనని, సాహసోపేతంగా దాశరథి ప్రకటించాడు.'ధనవంతుల కనక సౌధాలకివతల వణికే నిరుపేదల అడుసు గుడిసె గోడను' అని లేమికి విధేయంగా చాటింపు వేశాడు. నిరుపేదల స్వేదంలోనే ప్రసాదం ఉన్నదని నిర్ధారించాడు. చింతల తోపులో కురిసే చినుకులకు తడిసి ముద్దయిపోతున్న బాలింత ఒడిలోని పసిబిడ్డ కోసం రుద్రవీణపై వెచ్చనిఅగ్నిగీతాలను ఆలపించాడు. మట్టి తట్ట నెత్తిన పెట్టుకొని మండుటెండలో ప్రయాస పడుతున్న కూలి తల్లి కోసం అరుణ తరుణాక్షరాల పద్యాలు కూర్చాడు. ఎంగిలి మెతుకులకై ముందుకుసాగే ఆకలి డొక్కలను, చింకి పాతలకై వేచియున్న దిగంబర దేహాలను సమాదరించి తన అక్షరాల నీడలో సేద తీర్చాడు. 'తరతరాల పేదల త్యాగాల పంట ను' దిగమింగిన దగాకోరు రాజకీయాలను నిరసించాడు. ఈ విధమైన సృజన గరిమతో నిజమైన ప్రజాకవిగా దాశరథి ప్రఖ్యాతిగాంచాడు.

ప్రజా పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనటం వల్ల మిగతా కవుల కంటే దాశరథి ప్రభావశీలమైన సాహిత్యాన్ని సృష్టించాడు. విభిన్న సామాజిక శ్రేణుల ప్రత్యేక సమస్యలపై కూడా దాశరథి చూపు సారించి తదనుగుణంగా రచనలు చేశాడు. 'కులమతాల సుడిగుండాల' వల్ల సంభవించే సామాజిక ప్రమాదాలను గురించి దాశరథి హెచ్చరించాడు. 'నా కుల మె ద్దియో యెరుగ? నా మత మెయ్యదియో యెరుగ?%ౌ% లేళ్లది, రాళ్లది యే కులంబాకులమే మదీయము' అని సమానత్వ సందేశాన్ని అందించాడు. మిసిసిపీ విశ్వ విద్యాలయంలో తొలి నీగ్రో పట్టభద్రుడు జేమ్స్ మెరిడిత్‌కు 'నీలి రవ్వ' కవితతో దాశరథి నీరాజనాలు పలికాడు. 'నలుపు లోంచి నవ నాగరికత ఉద్భవిస్తున్నది/ నలుపులోంచి వెలుతురు వికసిస్తుందని' అణగారిన వర్గాల్లో విశ్వవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ప్రతిఘటనాత్మక చైతన్యాన్ని అక్షరబద్ధం చేశాడు.

'జ్ఞాన నయనమ్ములవాడు, 'మనస్సులోపలన్ తెల్లని వాడు', హింసను వధించిన వాడు, శాంతిపై జల్లినవాడు, తెల్లని విషమ్మునకు విరుగైనవాడు' నీలిరవ్వ అని నల్ల జాతీయుల బహుముఖీన ఘనతను పోతన పద్యశైలిలో దాశరథి తేటతెల్లం చేశాడు. వర్ణాంతర వివాహాలు ఎంత ఎక్కువగా జరిగితే అంత కులతత్వం నశిస్తుందని, మతాంతర వివాహాలు కూడా విస్తృతంగా జరగాలని వనితా జ్యోతి పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో దాశరథి పేర్కొన్నాడు. స్త్రీలను గౌరవించని జాతి అభివృద్ధి చెందదని ఆయన స్పష్టం చేశాడు. మహాబోధి, మహా పరినిర్వాణం అనే రెండు నాటికల్లో దాశరథి బుద్ధుని సమతాధర్మాన్ని, కారుణ్య తత్వాన్ని ప్రబోధించాడు. 'మానవకోటి బుద్ధమూర్తిని మరిచి పోదగునే' అని



కీలకంగా ప్రశ్నించాడు.

అనవద్యమైన కళాతత్వంతో దాశరథి తెలు గు పద్యాన్ని కదం తొక్కించాడు. ఫ్యూడల్ వ్యవస్థకు ప్రతీకగా వచన పండితుల నీలాప నిందలను ఎదుర్కొన్న పద్యాన్ని, తన పెన్ను బలంతో దాశరథి ప్రజాస్వామ్య భావజాల ప్రచారానికి వాహికగా మార్చాడు. 'గుండె దడ లో గణాలను గుణించుకొని రాయాలని, సృజనకారులకు హితవు చెప్పిన ఆయన ప్రతి పద్యా న్ని ఇలాంటి శైలితో తీర్చిదిద్దాడు. వచన కవిత్వంలో శ్రీశ్రీ పలికించిన ఒడుపును మాత్రాఛందో ఫణితిని దాశరథి పద్య కవిత్వంలో ప్రతిభావంతంగా పలికించాడు. వచన కవిత్వంలో ఎక్కువగా కనబడే సౌందర్యశోభితమైన వ్యక్తీకరణలతో తెలుగు పద్యానికి కొత్త సొబగులద్దాడు.

'గెలిచినది గడ్డిపోచ, ముక్కలయి పోయి/ మన్ను కరిచెను గొడ్డలి, కన్నులోని/ వేడి అశ్రువు గెలిచెను వాడి కత్తి ఓడిపోయెను' అం టూ ప్రతీకాత్మకంగా అత్యాధునిక అభివ్యక్తితో ప్రజాపోరాట విజయా న్ని దాశరథి అద్భుతంగా కవిత్వీకరించాడు. రెండు వందల ఏండ్ల చరిత్రపుటలు కప్పుకొని యున్న గాఢాంధకారం, తూరుపు మిట్ట నుంచి, పారి వచ్చిన వెలుతురు వాగులో కొట్టుకొని పోయిందని స్వేచ్ఛా భారతాన్ని కమనీయంగా కీర్తించాడు. ఉర్దూ భాషా పరిమళాలతో దాశరథితన కర్తృత్వానికి పుటం పెట్టుకున్నాడు. 'తమోవృక్షం', 'అశ్రు దీపికలు', 'రుధిర పక్షులు', 'విప్లవ మేఘం', 'వెలుతురుబాకు' లాంటి రూపకాలు ఆయన పద్యనిర్మాణ శిల్పంలో అపురూపంగా ఒదిగిపోయాయి. 'పజ్జొన్నకూడు' లాంటి నిసర్గ సుందరమైన తెలంగాణ పలుకుబడిని తన పద్య పల్లకిలో దాశరథి ఊరేగించాడు.

సమకాలీన కవుల విశిష్టతను, వారి ప్రత్యేక స్థానాన్ని దాశరథి నిజాయితీగా అంచనావేశాడు. 'జాషువా గారితో ఇరువైయవ శతాబ్దంలోని తెలుగు సాహిత్యం ఒక కొత్త మలుపు తిరిగింది' (మహాకవి జాషువా వ్యక్తిత్వం కవిత్వం -డాక్టర్ ఆర్.ఆర్.సుందర రావు పరిశోధన గ్రంథం ముందుమాట) అని సాటికవి ఔన్నత్యాన్ని సత్యసమ్మతంగా అభివర్ణించే ఉదాత్త సంస్కారం దాశరథికి తప్ప మరెవరికుంటుంది. మఖ్దూమ్ మొహియుద్దీన్, కాళోజీ, వట్టికోట, సి.నారాయణరెడ్డి తదితర కవుల గొప్పతనాన్ని కూడా దాశరథి సమున్నతంగా విశ్లేషించాడు. 'తెలగాణ భవదీయ పుత్రకులలో తీంద్రించు వైప్లవ్య సంచలనమ్మారక పోవలేదని' స్వరాష్ట్ర స్వప్నం సాకరమవుతుందని నాడే దాశరథి ఊహించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఫలాలను ఆస్వాదిస్తున్న శుభ తరుణంలో ఈ తెలంగాణ సోయికి మూలమైన దాశరథి కవిత్వం అజరామరం.

## కుక్కల బెడదతో స్కూల్ విద్యార్థుల భయాందోళన

### పట్టించుకోని అధికారులు

ప్రజాజ్యోతి మిరుదొడ్డి :గ్రామాల్లో వీధి కుక్కలు ఎక్కడికక్కడ విచ్చలవిడిగా తిరగడంతో స్కూల్ విద్యార్థులు ప్రజలు భయాందోళన గురవుతున్నారు. మండల కేంద్రంలో బడికి వెళ్లాల్సిన విద్యార్థులు వెళ్లాలంటే కుక్కల భయానికి బయటకు వెళ్లాలంటే విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డుపై వెళ్తున్న ప్రజలను కుక్కలు కరుస్తూనే ఉన్నాయి. మిరుదొడ్డి మండల కేంద్రంలో ఎక్కువగా వీధి కుక్కలు వీరంగం



చేయడంతో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రజలను కుక్కలు కరుస్తుంటే పట్టించుకోవడం లేదు. విషయంపై ఉన్నత అధికారులకు తెలిపిన పట్టించుకునే దాఖల లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన ఒక చిన్నారి హైదరాబాదులో వీధి కుక్కల దాడితో మృతి చెందిన సంఘటన తెలిసిందే. అది ఇలా చోటు చేయడంతో గ్రామంలోని విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటే భయంతో గురవుతున్నారు. ఉన్నత అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరారు.

## రైతులు రైతు భీమా తప్పనిసరిగా నమోదుచేసుకోవాలి

**మర్కూక్ జులై 22(ప్రజాజ్యోతి )**

మర్కుక్ మండలంలోని మర్కక్, ఎర్రవల్లి మరియు దామరకుంట రైతు వేధికలలో 2024 సంవత్సరానికిగాను రైతు భీమా నమోదు వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి టి .నాగేందర్ రెడ్డి గమాట్లాడుతూ రైతు బీమా పథకం లో కొత్తగా పట్టాదారు పాసు బుక్కులు వచ్చినవారు మరియు రైతు బీమా లో ఇది వరకు నమోదు కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలి. అని, 18సం . నుండి 59 సం . లోపు వయస్సు గల పట్టాదారులు అర్హులు అని తెలిజేశారు. దీనికి గాను



రైతు బీమా ఫారం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్ జతపరిచి రైతు వేదిక లో వెంటనే సమర్పించగలరని తెలియజేసారు. రైతులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు, ఈ ప్రేమియంని తెలంగాణ ప్రభుత్వం భరిస్తుంది అని తెలిజేశారు . ఏ కారణం చేత రైతు మ-రణించిన రైతు నామినికి 5లక్షల భీమా అందించబడును. రైతు భీమా లో పేరు తప్పుగా నమోదు జరిగిన లేదా మీరు ఎంచుకున్న నామిని మరణించిన లేదా మీరు మీయొక్క నామిని ని మార్చుకోవాలి అనుకున్నా వెంటనే మీ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మార్పులకు దరఖాస్తు చేసుకోగలరు అని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్, విష్ణు వర్ధన్ మరియు అశ్విని , రైతులు పాల్గొన్నారు.

## రైతు బీమా చేసుకొండి

- ఆగష్టు 5 వరకు అవకాశం
- కొత్త రైతులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దు
- ఏఓ వసంతరావు

**జగదేవపూర్, జులై22(ప్రజాజ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతుబీమా పథకం అన్నదాతల కుటుంబాలకు అండగా నిలుస్తుంది. రైతు ఆకాల మరణం చెందితే ఆయన కుటుంబం వీధిన పడొద్దనే ఉద్దేశంతో సర్కారు ఈ పథకాన్ని తీసుకువచ్చింది. ప్రభుత్వమే ఎల్ఐసి ప్రీమియం చెల్లించి మృతి చెందిన రైతు కుటుంబాలకు ప్రమాదబీమా సోమ్మును అందిస్తుంది. ఏటా ప్రభుత్వమే రెన్యూవల్ చేస్తుంది. ఈ సంవత్సరం జూన్ 28 వరకు పట్టా పాసు పుస్తకం పొందిన కర్షకులు కొత్తగా రైతుబీమాకు దరఖాస్తు చేసుకునేందుకు ఆగష్టు 5 తేదీ వరకు అవకాశం కల్పించింది. దీనికి తోడు గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు తమ ఆధార్ కార్డు , బ్యాంకు ఖాతాలో మార్పులు లేదా నామిని చనిపోతే పేరు మార్పు కోసం ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

**దరఖాస్తు చేయాలి ఇలా....**

కొనుగోలు చేసిన లేక తమ పేరిట మార్పిడి చేసుకున్న వ్యవసాయ భూమిని దరణిలో పట్టా చేయించుకున్న 18 నుండి 59 సంవత్సరాల ఉన్న రైతులు ఈ బీమా పథకానికి అర్హులు. ఇందుకు పట్టాదారు పాసు పుస్తకం , ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలను స్థానికంగా ఉండే ఏఈఓలకు అందించాల్సి ఉంటుంది. వారు వ్యవసాయ శాఖ సైట్ లో తమ ఐడీ ద్వారా లాగిన్ అయి సంబంధిత రైతుల వివరాలను నమోదు చేస్తారు. వీరికి ప్రభుత్వమే ఏటా ఎల్ఐసీ ప్రీమియం చెల్లిస్తుంది.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి..**
**వసంతరావు, ఏఓ, జగదేవపూర్**



ప్రభుత్వం కల్పిస్తున్న ఈ బీమా సదుపాయం పేద రైతు కుటుంబాలకు ఎంతగానో భరోసా ఇస్తుంది. మృతి చెందిన రైతు కుటుంబానికి రూ. ఐదు లక్షల చెల్లిస్తుండటంతో కష్టకాలంలో వారి ఆర్థిక అవసరాలు తీరే అవకాశం ఉంటుంది. అర్హులైన ప్రతి రైతు రైతు వేదికలో ఏఈఓలను కలిసి సంబంధిత ధ్రువపత్రాలతో అన్ లైన్ లో నమోదు చేయించుకోవాలి. ఆగష్టు 5 వరకు అవకాశం ఉంది కాబట్టి రైతులు ఏమాత్రం ఆలస్యం చేయవద్దు.

## చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**చేర్యాల(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార వేడుక స్థానిక వాసవి గార్డెన్లో జరిగింది. ఆర్యవైశ్యులు కేవలం సేవకే పరిమితం కాకుండా ఐక్యంగా మెదులుతూ రాజకీయంగా ఎదగాలని





ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ అన్నారు. ఇటీవల చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షుడిగా వంగపల్లి శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు తోట పద్మ, యువజన విభాగం అధ్యక్షుడిగా ఓరుగంటి శ్రీకాంత్ ఏకగ్రీవంగా సంఘం సభ్యులు నిర్ణయించారు.ఈ సందర్భంగా జిల్లా కమిటీ ప్రతినిధులు ఆయా విభాగాల సభ్యులచే ప్రమాణం చేయించిన అనంతరం చేర్యాల పట్టణ ఆర్యవైశ్య మహాసభ సంఘ నూతన అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ చేర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తోడ్పడతాడని మరియు అన్నివేళల అందరికీ అందుబాటులో ఉంటానని సంఘం అభివృద్ధికి పాటుపడతానని ఎవరికి ఏ కష్టం వచ్చిన ముందుండి అందరికీ సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కాచం నవీన్ కుమార్ జిల్లా కార్యదర్శి తడకలింగమూర్తి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు హేమలత యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రావికంటి చంద్రశేఖర్ వాసవి సేవాద జిల్లా అధ్యక్షుడు గుజ్జ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## రైతు బీమా పథకానికి దరఖాస్తులు స్వీకరణ

**-రైతుబీమా- కొండంత ధీమా**
**-వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్**

**కోహెడ జులై 22 (ప్రజా జ్యోతి)**

కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొంది ధరణి పోర్టల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని, ఆర్వోఎస్ఆర్ పట్టాలు పొందిన 18 నుంచి 59 ఏళ్లు వయసు ఉన్న రైతులు రైతు




బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్ సోమవారం తెలిపారు. రైతు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్, రైతు బీమా దరఖాస్తు ఫారం దరఖాస్తులను రైతు స్వయంగా వెళ్లి మీ సంబంధిత ఏఈఓకి ఆగస్టు 5వ తేదీలోగా అందజేయాలని సూచించారు. ఇందకుముందే నమోదు చేసుకున్న రైతులు ఏమైనా సవరణలు ఉంటే సరి చేసుకోవాలని, ప్రమాదవశాత్తు నామిని చనిపోయినా కొత్త నామిని మార్పు కోసం వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టాదార్ పాసుపుస్తకం ఉండి ఇంతకుముందు నమోదు చేసుకొని రైతులు కూడా పూర్తి వివరాలతో సంబంధిత ఏఈఓను సంప్రదించాలని వ్యవసాయ అధికారి రైతులను కోరారు.

## రాజగోపాల్ పేట ఎస్ఐగా ఎండి అసిఫ్

**నంగునూరు ప్రజాజ్యోతి:** రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్సపెక్టర్గా ఎండి అసిఫ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు ఎండీ అసిఫ్ కరీంనగర్ కమిషనరేట్ నుండి బదిలీపై రాజగోపాల్ పేటకు వచ్చారు కాగా ఇక్కడ పనిచేసిన భాస్కర్ రెడ్డి కరీంనగర్ కమీషనరేట్ కు బదిలీపై వెళ్లారు




## తొగుట నూతన ఎస్ఐగా రవి కాంతారావు

**తొగుట, జులై 22(ప్రజాజ్యోతి):**

తోగుట ఎస్సైగా రవి కాంతారావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకముందు ఇక్కడ పని చేసిన ఎస్ఐ లింగం బదిలీలో భాగంగా డిఐజి ఆఫీసుకు వెళ్లారు. ఆయన స్థానంలో సిద్దిపేట సిపి కార్యాలయంలో విఆర్ లో పనిచేస్తున్న రవి కాంతారావు తొగుట ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ వచ్చి తమను సంప్రదించాలని కోరారు.




## రైస్ మిల్లును తనిఖీ చేసిన అధికారులు

**తొగుట, జులై22(ప్రజాజ్యోతి):**

తొగుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామంలో శ్రీ శారదంబ రైస్ మిల్లు సోమవారం అధికారుల బృందం తనిఖీ చేశారు. ఆర్ డి ఓ బన్సీలాల్ తొగుట, వర్గల్ తహసీల్దార్లు బాలరాజు, శ్రీకాంత్ తోట ఎస్సై రవి కాంతారావు, సివిల్



సప్లై డిప్యూటీ తహశీల్దారు స్వామి సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. రైస్ మిల్లుకు సంబంధించి ధాన్యం నిలువలు మరియు రికార్డులను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ రైస్ మిల్లులో ఎలాంటి అవకాశాలు జరిగిన చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. సిఎంఆర్ రికార్డులు సరిగా ఉండాలని సూచించారు.

## బిజెపి మహిళా మోర్చా ఆద్వర్యంలో గోరింటాకు ఉత్సవాలు

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి**

సిద్దిపేట మహిళా మోర్చా అధ్యక్షురాలు ఇర్రి ఉమా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట భాగ్యలక్ష్మి, ఉమా, పద్మ,లక్ష్మి, జ్యోతి, వినోద,మేక ఉమా, మంజుల, జనాభాయ్, మమత, సరిత, మమత, విజయ, కార్యకర్తలు పాల్గోన్నారు.



## బేగంపేటలో అమ్మవారికి బోనాలు, బండ్ల ఊరేగింపు

**రాయపోల్ 22 ప్రజా జ్యోతి:** రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలోమహంకాళమ్మ, పోచమ్మల బోనాల పండుగ ను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవార్లకు బోనాలు తీశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని మహంకాళమ్మ, పోచమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు.



బోనాల ముందు పోతరాజులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఆలయాల చుట్టూ ఎడ్ల బండ్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరు సంతోష్ కుమార్ మాట్లాడుతూ పంటలు పండాలని గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో మెలగాలన్నారు. అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బోనాల పండుగ జరుపుకోవడం సంతోషకరమన్నారు.

## సాయిబాబా అరెస్టు

**నాగర్ కర్నూల్(ప్రజాజ్యోతి)22 జూలై:**
లిలిచిట్ ఫండ్ నడిపి ప్రజలకు మోసం చేసిన సాయిబాబాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. సాయిబాబా ఆస్తులపై స్పెషల్ టీం ని ఏర్పాటు చేసి విచారిస్తున్నామని సాధ్యమైనంత వరకు సాయిబాబా బాధితులకు సహాయం చేస్తామని ఎస్పి అన్నారు. సాయిరాం పేరుతో దాదాపు1542 మందిని మోసం చేసి 50 కోట్లకు పైగా డబ్బును వసూలు చేసి తిరిగి ఇవ్వకపోవడంతో సాయిబాబా తో పాటు మరో నలుగురు మీద 9 కేసులు నమోదు కావడంతో




సాయిబాబాను అరెస్టు చేసి కి జైలుకు పంపుతున్నామని, విచారణలో మిగిలిన వారిని కూడా అరెస్టు చేసి సాధ్యమైనంతవరకు అందరికీ న్యాయం చేస్తామని ఎస్పీ తెలిపారు.

## ఘనంగా మక్తల్ ఎమ్మెల్యే కుమారుడు అమిత్ జన్మదిన వేడుకలు

**నారాయణపేట జిల్లా: ఊట్కూరు మండలం జూలై 22 (ప్రజాజ్యోతి)...**
ఉట్కూరు మండల కేంద్రంలో మక్తల్ నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి పిలిస్తే పలికే నాయకుడు మక్తల్ నియోజకవర్గం ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే గారి తనయుడు అమిత్ గారి జన్మదినం సందర్భంగా ఉట్కూర్ కాంగ్రెస్ కమిటీ హాల్ లో యువజన కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్ కొంకు లింగం, ఆధ్వర్యంలో మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తనయుడు గారిజన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు వారిని కలిసి కేక్ కటింగ్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ప్రభుత్వ బడులను బతికించుకుందాం

- జిల్లా కలెక్టర్ మనుచౌదరి
- జగదేవపూర్ మండలంలో పాఠశాలల సందర్శన
- పాఠశాలలో అన్ని సదుపాయాలు కల్పిస్తాం
- బడీడు పిల్లలను ప్రభుత్వ బడికే పంపించాలి
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**జగదేవపూర్, జులై22(ప్రజాజ్యోతి):**
మన గ్రామ ప్రభుత్వ పాఠశాలలను బతికించుకుందాం. తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి పిలుపునిచ్చారు.
సోమవారం జగదేవ్ పూర్ మండలంలోని నిర్మల్ నగర్ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ సెంటర్, అలిరాజ్ పేట ప్రాథమిక పాఠశాల, మరియు




జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గజ్వేల్ మండలంలోని అక్కారం గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. 2015 నుండి నిర్మల్ నగర్ ప్రాథమిక పాఠశాల, అలిరాజ్ పేట ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలు రాక మూతపడడంతో ఈ విద్యా సంవత్సరంలో గ్రామాల్లో ప్రజలను ప్రోత్సాహించి పాఠశాలల్లో చేరేలా తల్లిదండ్రులను ఒప్పించినందుకు విద్యాశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలల్లో రెగ్యులర్ టీచర్ లేరని, అలాగే మరుగుదొడ్లు తాగునీటి వసతి కల్పించాలని, పాఠశాల ఆవరణ ప్రహరీ గోడ బాగుంది కాని కుక్కలు లోనికి పోకుండా పెద్ద గేట్ ని ఏర్పాటు చెయ్యాలని తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ ని కోరారు. సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నానని, అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అన్ని పాఠశాలల్లో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.

**మాస్టారుగా కలెక్టర్...**
కెజిబివి పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు గణితంలో గుణితాలకు సంబందించిన సబ్జెక్ట్ ని బోధించారు. ఎదైనా సబ్జెక్ట్ నేర్చుకోవాలి అనుకుంటే సబ్జెక్ట్ గుర్చి పూర్తి అవగాహన కలిగి ఉండి షార్ట్ కట్ మెథడ్ లొ సమస్యలు పరిష్కరించేలా ఆలోచించాలని, లాంగ్వేజెస్ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ రెగ్యులర్ గా మాట్లాడుతూ ఉంటేనే సబ్జెక్టు వస్తాయని, తెలుగు మన మాతృభాష మనం రోజు ఇంట్లో బయట అందరూ అదే భాషను మాట్లాడటం వల్ల సులభంగా అర్థమవుతుందని తెలిపారు. అలాగే హిందీ, ఇంగ్లీష్ లలో కూడా పాఠశాల, ఆవరణలో తరచూ మాట్లాడుతూ ఉంటే ఆ సబ్జెక్టులు కూడా సులభంగా అర్థం చేసుకోవడం, చదవడం మాట్లాడగలుగుతామని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారము భోజనం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అక్కారం ప్రాథమిక పాఠశాలలో తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పై గణిత సమస్యలు పరిష్కరించినందుకు చప్పట్లు కొట్టి అభినందించారు. పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని భుజించారు. అలాగే విద్యార్థులు భోజనంలో కూరను కలుపుకొని తినేలా తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఏదో మొక్కుబడిగా భోజనం పెడుతున్నం వారు తింటున్నారు అని కాకుండా రుచికరమైనదిగా తయారీ చేసి పిల్లలు తప్పకుండా పూర్తిగా తినేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పాఠశాలలో పిల్లలకు నల్లా సమస్య ఉందని గమనించి ఇంజనీరింగ్ ఏజెన్సీ బ్యాటరీ ఆఫ్ ట్యాప్ కనెక్షన్ నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం పిల్లలకు గుడ్లు, ఆకుకూరలు పప్పులు లాంటి పౌష్టికాహారాన్ని అందించాలని వంట సిబ్బందికి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ప్రాథమిక



పాఠశాలలు, జిల్లా పరిషత్ పాఠశాలలు, కేజీబీవీ మరియు మోడల్ స్కూల్ లాంటి అనేక పాఠశాలలు ఉన్నాయి. అన్ని పాఠశాలలో అన్ని రకాల వసతులు ఉన్నాయి. పిల్లలు ప్రవేట్ పాఠశాలల కాకుండా గవర్నమెంట్ పాఠశాలలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని అలాగే పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి ప్రతి ఒక్క ఫెసిలిటీ అందించే విధంగా తయారు చేస్తున్నామని తెలిపారు. పాఠశాలలో మంచి వాతావరణాన్ని తయారు చేయడానికి వివిధ పాఠశాలలను తరచు పర్యవేక్షణ చేస్తూ ఉంటానన్నారు. జిల్లాలో మూతపడిన పాఠశాలలు, తక్కువ విద్యార్థులు గల పాఠశాలల పై ఎక్కువ శ్రద్ధ తీసుకొని తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు మోటివేషన్ మరియు కన్విన్స్ అయ్యేలా చేసే కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. దాంట్లో భాగంగానే మండలాల్లో గల పాఠశాలను పర్యటించడం జరుగుతుందని తెలిపారు. కేజీబీవీ సంబంధించి ఆవరణ చుట్టూ ప్రహరీ గోడ సమస్య ఉన్నదని తెలుపగా సర్వేయర్ ని పిలిచి చుట్టూ డిమార్కింగ్ చేసి ప్రహరీ గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఆర్డిఓ ఆర్డిఓ బన్సీలాల్, జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి, ఎంపీడీవో యాదగిరి, ఎంఈఓ ఉదయ్ భాస్కర్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సైదులు, మాధవరెడ్డి, ప్రత్యేక అధికారి ఉమామహేశ్వరి, ఎంపిఓ శ్రీనివాస్, తహశీల్దారు కృష్ణమోహన్, అంగన్వాడీ సూపర్ వైజర్ భవానీ, టీచర్లు అనిత, రేణుక, వివిధ శాఖల అధికారులు హరిప్రసాద్, వేణు, జితేందర్ రెడ్డి, దయానంద్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పద్మారావు, యాదగిరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు నేత కె. రంగాచారికి విశిష్ట వ్యక్తి పురస్కారం

### శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్న రంగాచారి

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి :**
సిద్దిపేట కు చెందిన సీనియర్ జర్నలిస్టు, జర్నలిస్టు సంఘం జిల్లా నేత కలకుంట్ల రంగాచారి కి "విశిష్ట వ్యక్తి " పురస్కారం లభించింది.. హైద్రాబాద్ బీఎంఆర్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన శ్రీవైష్ణవ సేవా సమితి రజతోత్సవాల్లో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి, మాజీ కేంద్ర మంత్రి, సీనియర్ నాయకులు సముద్రాల వేణుగోపాలాచార్యులు, శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర నేతలు ఎస్ టి చారి, మోహన్, చిలకమర్రి లక్ష్మినాతాచార్యుల చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు.
సిద్దిపేట జిల్లా సిద్దిపేట మండలం పుల్లూరు గ్రామానికి చెందిన కలకుంట్ల రంగాచార్య గత 30 సంవత్సరాలుగా పాత్రికేయ రంగం లో పనిచేస్తున్నాడు. ఈనాడు, ఆంధ్ర ప్రభ, ప్రజ, వార్త, సూర్య దినపత్రికల్లో సుమారు 16 సంవత్సరాలు సిద్దిపేట కేంద్రం గా ప్రింట్ మీడియా లో జర్నలిస్టు గా పనిచేశారు..2009 నుండి 2016 వరకు %ఎవ్ జ% లో..2016 నుండి టి న్యూస్ లో ఉమ్మడి జిల్లా ప్రతినిధి గా పనిచేస్తున్నారు.. గత 30 ఏండ్ల కాలం లో జర్నలిస్టుగా ప్రజా సమస్యల పై అనేక కథనాలు రాసి వాటి పరిష్కారానికి కృషి చేశారు.. సమైక్య రాష్ట్రం లో ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం మెదక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా, 2001 లో తెలంగాణ ఉద్యమం పాల్గొన్నారు. తెలంగాణ జర్నలిస్టు ఫోరమ్ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా 14 సంవత్సరాలు పనిచేశాడు.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత గా తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.. ఇండియన్ జర్నలిస్టు యూనియన్ సభ్యునిగా.. స్టేట్ కౌన్సిల్ సభ్యునిగా పనిచేశారు..జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.మంజీరా రచయితల సంఘం అధ్యక్షునిగా సాహిత్య సేవ చేస్తున్నారు.వచన కవిత్వం రాశారు.సిద్దిపేట మండలం పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్ర వంశ పారం పర్య అర్చకునిగా దేవాలయ అభివృద్ధికి కృషిచేశారు.. దేవస్థాన కమిటీ చైర్మన్ గా పని చేశారు. ఇంకా పలు సంఘాల ద్వారా సామాజిక సేవ చేస్తున్నారు.. ఈ నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర రజతోత్సవాల సందర్బంగా వివిధ రంగాల్లో కృషి చేస్తున్న వారికి " విశిష్ట వ్యక్తి " పురస్కారాలను అందజేసింది. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కె. రంగాచార్య ను ఆయన వివిధ రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా పురస్కారానికి ఎంపిక జేసింది.. హైదరాబాద్ లో జరిగిన సభలో రంగాచారికి పురస్కారం అందజేశారు. పురస్కారం పొందిన రంగాచారిని అభినదించారు.ఈ సభలో శ్రీ శ్రీ శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానూజ చిన్న జీయర్ స్వామి. ఐఏఎస్ తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ మాజీ అధ్యక్షులు కేవీ రమణా చారి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# బిసిఏలోకి చేర్చాలి

**పాపన్నపేట,జూలై 22(ప్రజాజ్యోతి):**
రాష్ట్రం లోని ముదిరాజులను బిసి డి నుంచి బిసి ఏ లోకి మార్చాలని కోరుతూ పాపన్నపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం పాపన్నపేట తహసీల్దార్ లక్ష్మణ్ బాబుకి వినతిపత్రం



అందజేశారు.ఈసందర్భంగా ముశెట్టి కిష్టయ్య మాట్లాడారు.ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కి వెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలని,తెలంగాణ మత్స్య సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు జరిపి పాలకమండలి చైర్మన్ లను నియమించాలన్నారు.చేపపిల్లల కోసం నిధులు నేరుగా సొసైటీ ఖాతాల్లో జమచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఇందులో భాగంగా ముదిరాజ్ యువజన సంఘం మండల అధ్యక్షుడు కిరణ్,మండల నాయకులు చంద్రయ్య,నాని,చామంతుల కిరణ్,భూమేష్, గోపాల్,సాయిలు తదితరులు ఉన్నారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయండి

**పాపన్నపేట,జూలై 22(ప్రజాజ్యోతి):**
కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని భాజపా మండల అధ్యక్షుడు బికొండ రాములు డిమాండ్ చేశారు.భాజపా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం పాపన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో లక్ష్మణ్ బాబుకి స్థానిక



నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా అయన మాట్లాడారు.బీసీ కులగణన,స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్లు,ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.ఇందులో భాగంగా నాయకులు చంద్రన్న,బొక్కల భాగేష్,వడ్ల బాగేష్,మల్లేష్,విట్టల్ యువ మోర్చా నాయకులు రాజ్ కుమార్,ప్రవీణ్,శివాజీ,గోపాల్, విష్ణు తదితరులు ఉన్నారు.

## ధృవపత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తాం: ఎస్సై వెంకట్ రెడ్డి

**సిర్గాపూర్ జులై 22 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని శివాజీ కూడలి వద్ద సోమవారం సాయంత్రం ఎస్సై వెంకట్ రెడ్డి సిబ్బందితో కలసి వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ధృవపత్రాలు లేని 4 వాహనాలను ఎస్సై వెంకట్ రెడ్డి సీజ్ చెయ్యడం జరిగింది. ఈ మేరకు ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...వాహన చోదకులు వాహనం నడిపేటప్పుడు ఆర్సి, లైసెన్సు, ఇన్సూరెన్స్, మరి వాహనానికి సంబంధించిన ధృవపత్రాలు, హెల్మెట్ కచ్చితంగా కలిగి ఉండాలని, లేకుంటే ఫోన్లో అయినా చూపించాల్సిందేనని అన్నారు. వాహనానికి సంబంధించిన పత్రాలు ఇంటి దగ్గర ఉన్నవి అంటే కుదరదని తప్పకుండా పత్రాలు చూపించాల్సిందేనని ధృవపత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై వెంకట్ రెడ్డి వాహన చోదకులను ముందస్తుగా హెచ్చరించారు. ఆయనతో పాటు ఏఎస్సై రవీందర్ గౌడ్, సిబ్బంది ఇనోక్, కరుణాకర్ తదితర సిబ్బంది ఉన్నారు.



# డంపు యార్డ్ కు స్థలం చూయించండి

**కొల్చారం ప్రజాజ్యోతి :**
డంపింగ్ యార్డ్ కు స్థలం చూపించాలని అప్పాజీ పల్లి పంచాయతీ కార్యదర్శి పనింద్ర తహశీల్దార్ గఫార్ కు దరఖాస్తు ను అందజేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అప్పాజీపల్లి గ్రామ పంచాయతీ నకు డంపింగ్ యార్డు కొరకు గతంలో ఇచ్చిన స్థలంలో క్వారీ నిర్వహిస్తున్నారు. కనుక



గ్రామంలో సేకరించిన చెత్త వేయడానికి స్థలం లేకపోవడం వలన ఇబ్బందులు తలెత్తు తుందని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ గఫార్ ,ఎంపీడీఓ లక్ష్మి నర్సిములు ,ఏఓ శ్వేతా కుమారి డిప్యూటీ . తహసీల్దార్ నాగవర్ధన్ మరియు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## సిర్గాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

**సిర్గాపూర్ జులై 22 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో తహశీల్దార్ ఉ మాశంకర్, ఎంపీడీవో మల్సూర్ నాయక్, మండల వ్యవసాయ



అధికారి శశాంక్, ఇతర అధికారులు ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగించారు. కొంతమంది రేషన్ కార్డులో పేర్లను తొలగింపు కొరకు దరఖాస్తులు చేసుకున్నారని తహశీల్దార్ ఉ మాశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గిర్దావర్ మదన్ మోహన్, రజాక్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద పెరిగిన గోదావరి

కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక

**భద్రాచలం,జూలై22:** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరికి వరద నీరు పోటెత్తుతోంది. దీంతో భద్రాచలం వద్ద



రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. సాయంత్రం 7 గంటల సమయానికి గోదావరి నీటి మట్టం 49.04 అడుగులకు చేరింది. నీటి మట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించారు. మరోవైపు ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి క్రమంగా పెరుగుతోంది. ఇక్కడ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. గోదావరి నీటిమట్టం 13.3 అడుగులకు చేరింది. రెండో ప్రమాద హెచ్చరికకు వరద చేరువవుతోంది. ఎగువ నుంచి భారీ మొత్తంలో నీరు వచ్చే అవకాశం ఉండటంతో.. ముందస్తుగా 12,500 క్యూసెక్కుల చొప్పున నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. పి. గన్నవరం, ఐనవిల్లి, రాజోలు, కొత్తపేట, ముమ్మిడివరం లంకల్లో వరదనీరు చుట్టుముట్టింది. లంక గ్రామాల ప్రజలు పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

# రైతుభీమా నమోదు చేసుకోండి

**పాపన్నపేట,జూలై 22(ప్రజాజ్యోతి):**
రైతు భీమా నమోదుకు 2024 సంవత్సరానికి 28 జూన్ వరకు కొత్తగా వచ్చిన పట్టా పాస్ బుక్ దారులు,పట్టాదారులు తమ పాసుబుక్,ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు సంబంధిత పత్రాలను జతచేసి వ్యవసాయ విస్తారణాధికారికి అందజేయాలని మండల



వ్యవసాయ శాఖ అధికారి నాగంకృష్ణ పేర్కొన్నారు.18 నుండి 59 సంవత్సరాల రైతులు అర్హులన్నారు.ఆగస్టు 5 వ తేదీ వరకు ఈనమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు.కావున రైతులు రైతుభీమా నమోదు చేసుకోవాలన్నారు.కాగా 2024 ఆగస్టు 14 నుండి 2025 ఆగస్టు 13 వరకు మాత్రమే ఈపథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు.సోమవారం మండల వ్యాప్తంగా సుమారు 40 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు.

## బదిలీలైన పంచాయితీ కార్యదర్శుల స్థానంలో కొత్తవారు

**సిర్గాపూర్ జులై 22 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గ్రామాలల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శిలు సాధారణ బదిలీలల్లో భాగంగా గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులు రూపుల తండా కార్యదర్శి షేక్ శాదుల్ మరియు గార్డె గౌన్స్ పంచాయతీ కార్యదర్శి బి.మాడప్ప ఇద్దరు నారాయణఖేడ్ మండలానికి బదిలీ అయ్యారు. గోసాయిపల్లి పంచాయతీ కార్యదర్శి సంతోష్ మరియు జేమ్లతండా పంచాయతీ కార్యదర్శి గౌతమి ఇద్దరూ మనూర్ మండలానికి బదిలీలయ్యారు. వంగ్ధల్ పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, వాసర్ పంచాయతీ కార్యదర్శి రమేష్ ఇద్దరు నాగలగిద్ద మండలానికి బదిలీలయ్యారు. గైరాం తండా డబ్ల్యు పంచాయతీ కార్యదర్శి హన్మండ్లు క%శీ%గ్టీ మండలానికి బదిలీపై వెళ్లారు. వీరి స్థానంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించేది వీరే గోసాయిపల్లి కార్యదర్శిగా వినయ్ కుమార్, రూప్ల తండా కార్యదర్శిగా సతీష్ రెడ్డి, నారాయణఖేడ్ మండలం నుండి జేమ్లా తండాకు కార్యదర్శిగా శివకుమార్, వంగ్దల్ కార్యదర్శిగా దత్తురెడ్డి, వాసర్ కు రఘురాం, నూతనంగా వచ్చేయనున్నారు. గైరాం తండా డబ్ల్యు మరియు గార్డెగామకు ఇంకా ఎవరిని నియమించలేదు. కావున తగు సమాచారం నిమిత్తము తెలియపరు-స్తున్నామని సిర్గాపూర్ ఎంపీడీఓ మల్సుర్ నాయక్ అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి,రాష్ట్రీయ బాల స్వస్థ శిక్షణ కార్యక్రమం ఏర్పాట్ల పరిశీలన

-మండలంలో పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం.

**బొమ్రాస్పేట్ జులై 22(ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి %ణతీ% పల్వాన్ కుమార్ నేడు బొంరాస్పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను మరియు పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సిబ్బంది రోగుల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు. సాధారణ వార్డ్, డెలివరీ వార్డ్ లను పరిశీలించారు. డెలివరీ వార్డులో ఉండే అత్యవసర మందుల గురించి తనిఖీ చేశారు.

రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం క్రింద బొం రాస్పేట్ %ూఎజ% లో పైలట్ ప్రాజెక్టుగా %ూ% నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలలో ఉండే పుట్టుకతో వచ్చే లోపాలు, వంశపారంపర్యంగా వచ్చే లోపాలు, పెరుగుదల లోపాలను గుర్తించడం కోసం ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడీ కార్యకర్తలకు రేపు ఒక రోజు శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాట్లను బొంరాస్పేట్ లో గల రైతు వేదికలో %ణవీనూ% గారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ రవీంద్ర యాదవ్, %ూఎజ% మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్ మరియు డెమో శ్రీనివాస్ పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్లిన ఎంపీడీవో ఎంపీవో కార్యదర్శులను ఘనంగా సన్మానం

**బషీరాబాద్ జూలై 22 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో ఎంపీడీవో రాఘవులు ఎంపీవో రమేష్ పంచాయతీ కార్యదర్శిలు బదిలీపై వెళ్తుండడంతో వీరందరికీ సోమవారం రోజు ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ నాయకులు అధికారులు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో



సిబ్బంది పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన పట్లోళ్ల మహేందర్ రెడ్డి

**బషీరాబాద్ జూలై 22 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం జీవన్గీ గ్రామానికి చెందిన ఎనుముల దేవప్ప మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న జీవన్గి



గ్రామానికి చెందిన పట్లోళ్ల మహేందర్ రెడ్డి (శంకు పటేల్) అంత్యక్రియల కోసం 5000 రూపాయల ఆర్థిక సహాయం మృతుని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ కుమార్ ఏనుముల అంజిలప్ప, పోతురాజు ప్రభాకర్,ఎనుముల రాజు, కొనిగిరి నరసింహులు, పోతురాజు భీమప్ప, బాలకృష్ణ టి గోపాల్ మధు బుజ్జప్ప శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

**కొడంగల్ జులై 22 ప్రజా జ్యోతి న్యూస్**

జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక రాజ్ సోమవారం కడ కార్యాలయంలో వికారాబాద్, నారాయణపేట జిల్లా



కలెక్టర్లు ప్రతీక్ జైన్, సిక్తా పట్నాయక్ లతో సమీక్షించారు. నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, వికారాబాద్, నారాయణపేట్ అసిస్టెంట్ కలెక్టర్లు ఉమా హారతి, గరిమ నరుల, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి లు సమీక్షలో ఉన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య మంత్రి కార్యదర్శికి పూల బొకే తో స్వాగతించారు.

## మంట కలుస్తున్న కుటుంబ బంధం (చింతన ) !

తిరుమల,జూలై22: కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో పాటు, నేను, నా భార్య అన్న కుటుంబం మాత్రమే స్థిరపడుతోంది. బంధాలు, బంధుత్వాలకు విలువలేని కాలం ఇది. ఆస్తుల పంపకాల విషయంలో బంధుత్వాలకు విలువ దక్కడం లేదు. ఆస్తులే పరమావధి అనుకుంటున్న వారు ఎంతకైనా తెగిస్తున్నారు. కొన్ని బంధాలు మనిషి పెరిగి పెద్దయ్యాక ఏర్పరుచుకుంటాడు. స్నేహితులు, జీవిత భాగస్వామి ఇవన్నీ ఈ కోవకే చెందుతాయి. అయితే, ఏ బంధం ఎప్పుడు, ఎందుకు ఏర్పడుతుందో ఊహించలేం. ఒకసారి ముడిపడిన బంధాన్ని తుంచు కోకుండా ఉండటం మన ప్రవర్తనలోనే ఉంటుంది. ఆస్తి కోసం సోదర బంధాన్ని వదులుకోవడానికి సిద్ధపడతారు కొందరు. అదే ఆస్తిపాస్తులకు ఎక్కడ ఎసరు పెడుతుందో అని ఆప్యాయంగా పలకరించే సోదరికి కనిపించకుండా ముఖం చాటేసే వాళ్లూ ఉన్నారు. అవసాన దశలో ఉన్న తల్లిదండ్రులను భారంగా భావించి పేగుబంధా న్ని మరచి వారిని వృద్ధాశ్రమాల్లో పడదోసే ప్రబుద్ధులూ కోకొల్లలు. తన,పర అన్న భేదాలు పక్కన పెట్టి తల్లిదండ్రులతో తలపడడం, అన్నదమ్ములతో ఘర్షణ పడడం, అక్కా చెల్లెళ్లలతో గొడవలు పడడం అన్నది చూస్తున్నాం.

# ముదిరాజులకు రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయండి

– తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న వెనుకేయబడిన ముదిరాజ్ లు
– తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేత

**పరిగి, జూలై 22 (ప్రజాజ్యోతి):**

జనాభా ప్రాతిపదికన ముదిరాజుల రిజర్వేషన్ బిసి-డి నుండి బిసి-ఏ గ్రూపుకు మార్చిన జీవో ఎంఎస్ నెం. 15 తేది: 19-02-2009, పునరుద్ధరించి భారత జాతీయ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ-2023 అభయ హస్తం మేనిఫెస్టో, కామారెడ్డి బిసి డిక్లరేషన్ వాగ్దానం ప్రభుత్వం ద్వారా అమలు చేయుట గురించి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేసారు.

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రిజిస్టర్ నెంబర్. 24/1954 గత 15 సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముదిరాజుల యొక్క స్థితిగతులను పరిశీలించి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉద్యమాల నేపథ్యంలో ముదిరాజులను బిసి-డి నుంచి బిసి-ఏ గ్రూపులోకి మార్చి జీవో ఎంఎస్ నెం. 15/ 2009 ద్వారా మార్చడం జరిగింది వినతిపత్రం లో పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో ముదిరాజులు అనేక సంవత్సరాలుగా సామాజిక, విద్యా, ఆర్థిక, ఉద్యోగ మరియు అన్నిరంగాలలో వెనకకు నెట్టివేయబడ్డారు తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉద్యమంలో కూడా ముదిరాజుల ముందుండి పోరాటం చేసిన విషయం అందరికీ తెలిసిందే,

జనాభాలో అత్యధిక శాతం మత్స్యకార వృత్తిపైన, తోటల పెంపకం పైన, కావల్ కారు వృత్తి పైన, ఆధారపడి విద్యా ఉద్యోగ రంగాల్లోనే కాక రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నారు సుప్రీంకోర్టు తేదీ 11-10-2022వ రోజున తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ, (ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ) వేసిన కేసు నందు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ బిసి కమిషన్, తెలంగాణ ప్రభుత్వము ఎలాంటి అలసత్వం లేకుండా వెనువెంటనే ముదిరాజుల రిజర్వేషన్ కు సంబంధించిన బిసి-డి నుండి బిలి-ఏ గ్రూపు మార్పు చర్యలను చేపట్టగలరని తుది తీర్పు వెలువరించి ఉన్నారు కావున న్యాయ సంబంధమైన అన్ని అడ్డంకులు తొలగిపోయినందున తెలంగాణ బిసి కమిషన్ మరియు తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి అలసత్వం లేకుండా ముదిరాజులను బిసి-డి గ్రూపు నుంచి బిసి-ఏకు మార్చిన జీవో ఎంఎస్ నెం. 15 వెంటనే పునరుద్ధరణ చేయగలరని కోరారు. ఇటీవల భారత జాతీయ కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికలు-2023లో అభయ హస్తం మేనిఫెస్టో, కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో వాగ్దానం చేసిన విధంగా జిఓ ఎంఎస్ నెంబర్ 15 తేదీ 19-02- 2009 పునరుద్ధరణ, ముత్రాసి, ముదిరాజ్, తెనుగోళ్లు సామాజిక వర్గాలను ముదిరాజులను బిసి-డి గ్రూపు నుండి బీసీ-ఏ మార్పునకు కట్టుబడి ఉంటారని పూర్తి విశ్వాసంతో యావత్తు తెలంగాణ ముదిరాజ్ అందరు కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తీసుకురావడానికి హితోదికంగా కృషి చేసి గత ఎనిమిది నెలలుగా మీరు ఇచ్చిన హామీని నెరవేరుస్తారని మేము ఆశించాం ఇప్పటికే అనేక విద్య ఉద్యోగ అవకాశాలలో అవకాశాలు కోల్పోతున్నాం కావున తొందరగా మా సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా ముదిరాజుల అభివృద్ధికి ఈ కింది డిమాండ్ల ను నెరవేర్చాల్సిందిగా కోరుతున్నాం మని తెలిపారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటుకు ధన్యవాదాలు తెలియజేస్తూ దానికి సంఖ్యాపరంగా కూడా ఆలోచించి ప్రతి సంవత్సరానికి 1000 కోట్లు నిధులు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేసారు.

జిఓ ఎంఎస్ నెం. 98, 74,04 %డ%15ల ప్రకారము చెరువు,



కుంటలపై మాత్స్య సంపదపై తెలుగు, ముద్రాసి, ముదిరాజ్, బెస్త గంగపుత్ర మరియు గుండ్ల కులాలకు మాత్రమే హక్కులు ఉండే విధంగా మరియు మాత్స్య సొసైటీలో సభ్యత్వం సరళీకృతం చేసే విధంగా చట్టపరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు.

ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ కు సరిపడా నిధులు కేటాయించాలని, అసంఘటిత రంగంలో కార్మికులుగా ఉన్నవారికి గుర్తింపు కార్డులు ఇచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ, వెనకబడిన తరగతులు మరియు ప్రత్యేకించి ముదిరాజులకు కేటాయించబడిన అసైన్డ్ భూములను పునరుద్ధరణ చేసి పట్టాదారు పాస్ పుస్తకంలో జారీ చేసి వారి హక్కులకు పూర్తి పటిష్టమైన చర్యలు చేపట్టాలని, కేంద్ర ప్రభుత్వానికి బీసీ క్రిమిలేయర్ విధానాన్ని ప్రత్యేకించి ముదిరాజుల గూర్చి తొలగించమని సిఫారసు చేయాలని, ఇతర బీసీ కులాలు, చేనేత కార్మికులకు, గౌడ కులస్తులకు, ఇస్తున్నట్లుగానే ముదిరాజ్ మత్స్యకారులకు 50 సంవత్సరాలు నిండిన వారికి ఆసరా పెన్షన్స్ సౌకర్యం కల్పించాలితెలంగాణలో మాత్స్య సహకార సంఘాలు 6000 పైగా ఉన్న అన్ని సొసైటీలకు 100% ఉచిత చేపల పిల్లల పంపిణీ, గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాలలో ఉన్న ముదిరాజుల కొరకు ప్రత్యేక ముదిరాజ్ గురుకుల పాఠశాలలు కళాశాలలు ఏర్పాటు, తెలంగాణ రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజులకు రాజకీయ రంగంలో సరియైన ప్రాతినిధ్యం లేనందున చట్టసభల్లో జిల్లా పరిషత్ ఎన్నికల్లో, స్థానిక సంస్థల్లో మరియు కార్పొరేషన్లలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి డి మాణిక్యం ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్కొడ నర్సింలు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, యాటకర్ల కృష్ణ ముదిరాజ్, ముకుంద వెంకటేష్ ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి డిక్లరేషన్ అమలు చేయాలి

## మండల బీజేపీ ఓబీసీ మోర్చా నాయకుల డిమాండ్
## తహసిల్దార్ విజయ్ కుమార్ కు మెమొరండం

**కొడంగల్ జులై 22 ప్రజా జ్యోతి న్యూస్ ::**

కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపై ఏ మాత్రమూ చిత్తశుద్ధి ఉన్నా వెంటనే బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని కొడంగల్ మండల బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు దత్తాత్రేయ, బిజెపి జిల్లా కార్యదర్శి సూరారం రాకేష్, మండల అధ్యక్షులు బందేప్ప, పట్టణ అధ్యక్షులు గంటి సర్వేశ్ , మండల ప్రధాన కార్యదర్శి కరాటే శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా ఆదేశాల మేరకు సోమవారం మండల బిజెపి ఓబీసీ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ విజయ్ కుమార్ కు మెమోరండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామారెడ్డి ఎన్నికల సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని, బీసీ డిక్లరేషన్ ద్వారా బీసీ కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా ఏ ఒక్క హామీని అమలుచేయలేదని విమర్శించారు. బీసీ సబ్‌ప్లాన్ అమలు చేసి వారికి ఏటా రూ.20 వేల కోట్లు కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. వారం రోజుల్లో ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్‌లో ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. బీసీ విద్యార్థులకు ర్యాంకుతో సంబంధం లేకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుచేయాలని అలాగే గొల్లకురుమలకు వంద రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీకి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుల



ఎకౌంట్లో వేస్తామని ఇచ్చిన హామీ మరిచి గొల్ల కురుమలను మోసం చేశారని విమర్శించారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు ఇప్పటి వరకు తీసుకోకపోవడం సరికాదన్నారు.

# ముఖ్యమంత్రి గారు!

## పరిగి అభివృద్ధికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించండి

### –ముకుంద నాగేశ్వర్, టీ జేఏసీ చైర్మన్, వికారాబాద్ జిల్లా

**పరిగి, జూలై 22 (ప్రజాజ్యోతి):**
పరిగి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, జిల్లాకు ప్రాతినిథ్యం వహించిన మంత్రుల చేతగానితనం, అభివృద్ధిపై అవగాహనరాహిత్యం, వ్యక్తిగత స్వార్థం వల్ల దశబ్దాలుగా విద్య, ఉద్యోగ, ఉపాధి, మౌలిక వసతుల కల్పన, పరిశ్రమల ఏర్పాటు లాంటి అభివృద్ధికి దూరంగా ఉంచబడిందని వికారాబాద్ జిల్లా టీజేఏసీ చైర్మన్ ముకుంద నాగేశ్వర్ ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి బడ్జెట్లో అత్యధిక నిధులు కేటాయించి ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి కృషి చేయాలని, పరిగి సాగునీటి రంగ అభివృద్ధికి ప్రాణహిత–చేవెళ్ల మరియు పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల ఫేస్–



%××% పనులకు బడ్జెట్ లో పూర్తిస్థాయి అత్యధిక నిధులను కేటాయించి పనులు త్వరితగతిన పూర్తగుటకు చర్యలు చేపట్టాలని కోరారు. పరిగిలో విద్యాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలు కూడా మంజూరు చేసి శాశ్వత భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాని అన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల పాఠశాలలు పరిగిలో విద్యారణ్యపురి (తుంకుల గడ్డ)లో గతంలో కేటాయించిన స్థలంలో ఒకే క్యాంపస్లో ఉండునట్లు భవన నిర్మాణాలకు నిధులు కేటాయించాలని అన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండల కేంద్రాలలో గల హై స్కూల్స్ ని అధునాతన సౌకర్యాలతో అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయుటకు నిధులు కేటాయించలని, యువత ఉపాధి కల్పనలో భాగంగా ఉపాధి నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని మరియు తెలంగాణ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరారు. ప్రతి మండల కేంద్రంలో బీసీలకు నవోదయ పాఠశాల స్థాయిలో గురుకుల పాఠశాల మరియు గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని, పరిగి నియోజకవర్గంలో గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయుటకు నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు. క్రీడల అభివృద్ధి కొరకు నియోజకవర్గ కేంద్రంలో స్టేడియం నిర్మాణానికి నిధులు, ప్రజలకు అత్యుత్తవ–ంమైన వైద్యాన్ని అందించడానికి పరిగి మునిసిపాలిటీలో మరియు కుల్కచర్లలో 100 పడకల సూపర్ స్పెషాలిటీ మరియు ప్రసూతి ఆసుపత్రుల ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడంలో భాగంగా గతంలో పరిగి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన నూతన చౌడపూర్, మహమ్మదాబాద్ మండలాలలో శాశ్వత ప్రభుత్వ విద్యా, వైద్య, రక్షణ, పరిపాలనా భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాం అని, అదేవిధంగా పరిగి నియోజకవర్గాన్ని నూతన రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడంతో పాటు నూతన మండలాల ఏర్పాటుకు అవకాశం ఉన్న కంకల్, దిర్సంపల్లి–దాదాపూర్, మరికల్, వెన్నచెడ్ నూతన మండలాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. రైతు సమస్యల పరిష్కారానికి పరిగిలో 2015 లో శంకుస్థాపన చేసిన రైతు బజార్, 2022లో శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ల భవనాలను పూర్తి చేయాలని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసిన ఉద్యమకారులను ప్రతి మండలంలో ఉద్యమ కాలంలో పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ ఉన్నా లేకపోయినా విచారించి కనీసం వంద మందికి తగ్గకుండా ఉద్యమకారులను గుర్తించి మండల కేంద్రంలో 250 గజాలలో తెలంగాణ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇచ్చుటకు నిధులు కేటాయించాల్సిందిగా కోరారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన కొడంగల్ నియోజకవర్గానికి ఆనుకొని ఉన్న పరిగి నియోజకవర్గ అభివృద్ధికి కూడా కొడంగల్ నియోజకవర్గానికి కేటాయిస్తున్నట్లుగానే నిధులు కేటాయించి పరిగి నియోజకవర్గ అభివృద్ధి బాధ్యతలను కూడా తీసుకోవాలని కోరుతున్నట్లు ముకుంద నాగేశ్వర్ తెలిపారు.

# కంపెనీ అనుమతులు రద్దు చేయాలి,

– గ్రామ సభలో తీర్మానం,
– ప్రజా జ్యోతి కథనానికి స్పందించిన మండల అధికారులు,
– పొల్యూషన్ బోర్డు కు ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ కు లెటర్ పంపుతాం,
– కంపెనీ యాజమాన్యానికి నోటీసులు జారీ చేస్తాం.
– మండల అభివృద్ధి అధికారి బి.నర్సింలు, మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్,

**ధారూర్ జూలై 22(ప్రజా జ్యోతి)**
దుర్వాసనతో తల్లడిల్లుతున్న దోర్నాల పరిసర ప్రాంత ప్రజలు అనే ప్రజా జ్యోతి కథనానికి మండల అభివృద్ధి అధికారి బి. నర్సింలు,మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్, స్పందించారు.సోమవారం నాడు మండల పరిధిలోని దోర్నాల్ గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేయించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.గ్రామ సభలో పాల్గొన్న గ్రామ యువకులు ప్రజలు మాట్లాడుతూ..... కంపెనీ అనుమతుల రద్దు



అయ్యేవరకు వెనక్కి తగ్గేది లేదని అనుమతులు రద్దు విషయంలో ఎన్ని కేసులు పెట్టినా చివరకు జైలు కెళ్ళిన భయపడేది లేదని ప్రజలు ప్రాణాల కంటే జైలు జీవితం గొప్ప కాదని చుట్టుప్రక్కల ఉన్న ఐదు గ్రామాలలో దుర్వాసన రావడంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అలాగే పశువులు చిన్నపిల్లలు కూడా రోగాల బారిన పడుతున్నారని గతంలో దాన కంపెనీ పేరుతో అనుమతులు తీసుకొని కుళ్ళిన కళేబారాల నుండి కల్తీ నూనె తయారు చేస్తున్నారని ప్రశ్నించిన యువకులపై మరియా ఫీడ్ కంపెనీ మేనేజర్ కేసులు పెట్టి జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ప్రజల ప్రాణాల కంటే కంపెనీ గొప్పదా అని అన్నారు.ప్రజల ప్రాణాలు పోతున్న జిల్లా యంత్రాంగం మౌనం పాటించడం ఏమిటని ప్రశ్నించారు.గ్రామపంచాయతీ నుండి గతంలో నోటీసులు జారీ చేశారని కంపెనీ యాజమాన్యం నోటీసులను పరిగణలోకి తీసుకోవడం లేదని రాజకీయ నాయకుల అండదండలతో కంపెనీ కొనసాగుతుందని ప్రజలు ఆరోపించారు.ధర్నాలు చేసిన ఫిర్యాదులు చేసిన జిల్లా స్థాయి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజల ప్రాణాలు ముఖ్యమా ముడుపులు ముఖ్యమా అని అన్నారు.ఇట్టి విషయంలో జిల్లాస్థాయి అధికారులు చోరువ తీసుకోవాలని ప్రజలు కోరారు.గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని జిల్లా స్థాయి అధికారులు పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు.


ప్రజాజ్యోతి
22 Jul 2024 - Page 12
దుర్వాసనతో తల్లడిల్లుతున్న దోర్నాల్ పరిసర ప్రాంత ప్రజలు

గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజల అభిప్రాయాలను గ్రామపంచాయతీ మినిట్స్ లో నమోదు చేశారు. గ్రామ పరిధిలో ఉన్న మరియాపీడ్ కంపెనీ అనుమతులు రద్దు చేయాలని గ్రామపంచాయతీ మినిట్స్ బుక్ లో నమోదు చేశారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి బి,నర్సింలు.మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ...... కంపెనీ అనుమతులు రద్దు చేయడం మా పరిధిలో లేదని ప్రజలు కోరిన విధంగా మరియా ఫీడ్ కంపెనీ యజమాన్యానికి నోటీసులు జారీ చేస్తామని అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు,ఇండస్ట్రియల్ జనరల్ మేనేజర్ కు తీర్మానించిన అంశాలపై లెటర్ పంపుతామని పంపించిన అంశాలపై ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి స్వాతి,గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

## –కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**తాండూర్ జులై 22 ప్రజా జ్యోతి:**
గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు విధించిన మల్టీ పర్పస్




విధానాన్ని వెంటనే రద్దు చేయాలంటూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) ద్వారా తాండూరు ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘం,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని చెప్పారు. అలాగే గత 7 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు కార్మికులందరికి వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను మల్టీ పర్పస్ వర్కర్స్ గా మారుస్తు గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 ని రద్దు చేయాలని కోరారు. ట్రాక్టర్ నడపడం, కరెంటు స్థంభాలు ఎక్కి పనిచేసిన కార్మికులు అకస్మాత్తుగా చనిపోవడం జరిగిందని దీంతో అట్టి కుటుంబాలు వీధిన పడ్డాయని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి జీవో నెంబర్ 60 ప్రకారం పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని వివిధ పంచాయతీలలో పనిచేస్తున్న సీనియార్టీ గల ఇతర సిబ్బందిని వారి వారి అర్హతలను బట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

ప్రతి కార్మికుడికి ఐదు లక్షల ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈ ఎస్ ఐ అమలు చేయాల డిమాండ్ చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి సన్నద్ధమవుతున్నామని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ సిబ్బందిని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం తగు న్యాయం చేయాలన్నారు. లేనియెడల ఈ నెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గం గ్రామపంచాయతీ కార్మిక నాయకులు జిలాని, నర్సింలు, శాంతమ్మ, వెంకటమ్మ,భీమయ్య, అంబరప్ప,రాములు, షబ్బీర్, శామప్ప,చందు, లక్ష్మి, వెంకటప్ప, లక్ష్మి, భీమమ్మ, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.